VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
91(40) 27628184, 27674037
victoria.ashoknagar@gmail.com
//www.victoriaoverseas.com
AAERI QEAC No. E334

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 57, పేజీలు - 08

మంగళవారం, జూన్ 25, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

NEWS
- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

### లోక్ సభ సమావేశాలు
## ప్రారంభం
**- ఎంపీగా ప్రధాని మోదీ ప్రమాణస్వీకారం**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** 18వ లోక్ సభ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ప్రధాని మోదీ సహా ఇతర ఎంపీలతో నూతన లోక్ సభ ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రమాణస్వీకారం చేయిస్తున్నారు. తొలుత ప్రధాని మోదీ ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఎంపీలంతా ప్రమాణస్వీకారం చేస్తారు. తొలిరోజు 280 మంది ఎంపీలు ప్రమాణ స్వీకారం చేసారు. మిగిలిన వారితో నేడు ప్రమాణస్వీకారం చేయిస్తారు. అనంతరం స్పీకర్ ఎన్నిక కోసం నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఈ నెల 26న స్పీకర్ ఎన్నిక పూర్తి కానుంది. అంతకు ముందు ప్రొటెం స్పీకర్‌తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ హాజరయ్యారు.

**ఎంపీలందరికీ స్వాగతం**

ఇది చాలా పవిత్రమైన రోజు అని ఎంపీలందరికీ స్వాగతం పలుకుతున్నా అని పీఎం మోదీ అన్నారు. సమావేశాలకు ముందు పార్లమెంట్ ప్రాంగణంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'ఎంపీలు 6లో

## కేసీఆర్‌ను ఫాలో అవుతున్న రేవంత్
**- రిజల్ట్ రిపీట్**
## అవుతుందా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో బొటాబొటీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్థిరంగా ఉండేందుకు చేరికలను ప్రోత్సహిస్తోంది. ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో విపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటోంది. దీంతో తాము బలపడతామని, ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను బలహీనపరుస్తున్నామని హస్తం నేతలు భావిస్తున్నారు. కానీ, ఈ విషయంలో గతంలో కేసీఆర్ చేసిన తప్పే ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇబ్బందులను కోరి తెచ్చుకుంటున్నామని మర్చిపోతున్నారు.

**ఓడినవారిపై ప్రభావం..**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకోవడం ద్వారా వారిపై ఎన్నికల్లో పోటీచేసి ఓడి పోయినవారిపై ప్రభావం పడుతోంది. ఎమ్మెల్యేల చేరికతో వారి అనుచరులు కూడా అధికార పార్టీలోకి వస్తారు. దీంతో గతంలో కాంగ్రెస్ ఓడిపోవడానికి పనిచేసిన వారే ఇప్పుడు జై కాంగ్రెస్ అనాల్సిన పరిస్థితి. ఇదే సమయంలో మొదటి నుంచి కాంగ్రెస్‌లో ఉన్నవారికి, కొత్తగా పార్టీలోకి చేరిన వారి మధ్య పోటీ నెలకొంటుంది. నామినేటెడ్ పదవుల కోసం పోటీ పడతారు. ఇది పాత కొత్త నేతల మధ్య వైరానికి దారితీయడం ఖాయం

**నైతికత తిలోదకాలు..**

అధికార పార్టీలో చేరుతున్నవారు చేర్చుకుంటున్నవారు ఇద్దరూ నైతికతకు తిలోదకాలు ఇస్తున్నారు. రాజకీయాల్లో ఇప్పుడు ఆ పదానికే స్థానం లేదు. ఈ నేపథ్యంలో కొత్తగా చేరినవారితో ప్రభుత్వం స్థిర పడొచ్చు. కానీ, పార్టీ పరంగా మాత్రం ఇబ్బందులు తప్పవు. ప్రభుత్వం ఏర్పడిన మొదట్లో ప్రభుత్వం పడిపోతుంది కూలుస్తాం అన్న నేతలు కూడా ఇప్పుడు అధికార పార్టీలో చేరుతున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు తప్ప బీఆర్ఎస్‌లో ఎవరూ మిగలరని కాంగ్రెస్ పార్టీనేతలు గొప్పగా చెబుతున్నారు. గతంలో ప్రభుత్వాన్ని కూలుస్తామన్నందుకు ప్రతీకారం తీర్చుకుంటున్నట్లుగా చేరికలను కాంగ్రెస్ ప్రోత్సహిస్తోంది. కానీ, కేసీఆర్ అనుచరులను చేర్చుకోవడం ద్వారా ముప్పు తెచ్చుకుంటున్నామన్న విషయం మర్చిపోతున్నారు.

**అధికారం కోసమే..**

చేరికలను కాంగ్రెస్ గొప్పగా అనుకుంటోంది. కానీ అది కాంగ్రెస్ గొప్ప కాదు అధికారం గొప్ప అన్న విషయం విస్మరిస్తోంది. కాంగ్రెస్ విపక్షంలో ఉన్నప్పుడు ఒక్కరు కూడా చేరలేదు. ఇప్పుడు చేరుతున్నారంటే అది అధికారం గొప్పదనమే.

ఇప్పుడు చేరిన వారు, చేరుతున్న వారు కూడా అధికారం అనుభవించడానికే. ఎన్నికల సమయంలో టికెట్ ఇస్తేనే పార్టీలో ఉంటారు. లేదంటే మళ్లీ వారు కేసీఆర్ పంచనో ఇంకో పార్టీలో కేరడం ఖాయం. ఇలాంటి చేరికతలో బీఆర్ఎస్ ఇప్పుడు బాగా నష్టపోవచ్చు కానీ రేపు కాంగ్రెస్‌కు కూడా ఇదే పరిస్థితి రావొచ్చు. 6లో

## ఐఆర్‌సీటీసీ ఐడీతో
## వేరేవారికి టికెట్లు బుక్ చేస్తే జైలే
**- రైల్వే శాఖ కీలక నిర్ణయం**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రస్తుతం ఎక్కువమంది తమ ఐఆర్‌సీటీసీ ఐడీ ద్వారా ఆన్‌లైన్‌లో రైలు టికెట్లు బుక్ చేస్తున్నారు. ఒక్కోసారి బంధువులు, స్నేహితులకూ తమ ఐడీతో టికెట్లు తీసుకొని సాయం చేస్తుంటారు. ఉద్దేశం మంచిదే అయినప్పటికీ ఈ తరహా విధానాన్ని రైల్వేశాఖ తీవ్రంగా ఖండిస్తోంది. వ్యక్తిగత ఐడీతో ఇతరులకు టికెట్ బుక్ చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తోంది. జైలుశిక్షతోపాటు భారీ జరిమానా విధించబోతోంది. దీనికి సంబంధించి బుకింగ్ నిబంధనల్లో తీసుకొచ్చిన మార్పును స్పష్టంగా పేర్కొంది. రైల్వే చట్టం సెక్షన్ 143 ప్రకారం కేవలం అధికారిక గుర్తింపు పొందిన ఏజెంట్లు మాత్రమే థర్డ్ పార్టీ కింద టికెట్లు బుక్ చేసే అవకాశం ఉంది. వీరు మాత్రమే ఇతరులకు టికెట్ బుక్ చేస్తారు. ఈ నిబంధనను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబోతున్నారు. మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదంటే రూ.10వేల జరిమానా లేదంటే జైలుశిక్షతోపాటు జరిమానా రెండూ విధించే అవకాశం ఉంది. నిబంధనల ప్రకారం వ్యక్తిగత ఐడీతో కేవలం రక్త సంబంధీకులకు మాత్రమే ఇకనుంచి టికెట్లను బుక్ చేయాల్సి ఉంటుంది. ఆధార్‌తో లింకు 6లో

## ఆ కేసులో నా ప్రమేయం లేదు
**- హైకోర్టును ఆశ్రయించిన కేసీఆర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ హైకోర్టు ను ఆశ్రయించారు. తనపై నమోదైన కేసు విషయంలో తన ప్రమేయం ఏమీ లేదంటూ సోమవారం రోజున ఉన్నత న్యాయస్థానంలో కేసీఆర్ 6లో

## రక్షణ శాఖ భూమిని ఇవ్వండి
**- ఢిల్లీలో రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ**

- భేటీ సందర్భంగా ముఖ్యమంత్రి వెంట ఎంపీలు
- రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం డిఫెన్స్ భూమిని అప్పగించాలని విజ్ఞప్తి
- కొన్ని జిల్లాల్లో సైనిక్ స్కూల్స్ పెంపు కోసం విజ్ఞప్తి

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా గడుపుతున్నారు. తెలంగాణ ఎంపీలు మల్లు రవి, రఘురామిరెడ్డి, బలరాం నాయక్, సురేష్ షెట్కర్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, రాజ్యసభసభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి సోమవారం ఢిల్లీలో కేంద్ర 6లో




రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక సమస్యలపై కేంద్ర మంత్రితో చర్చించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఇతర సంక్షేమ,

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

- సోమవారం తొలిసారిగా సమావేశమైన రాష్ట్ర కేబినెట్
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మూడున్నర గంటల పాటు సమావేశం
- సీఎం చంద్రబాబు సంతకాలు చేసిన 5 అంశాలకు క్యాబినెట్ ఆమోదం
- 7 కీలక అంశాలపై శ్వేత పత్రాలు విడుదల చేయాలని నిర్ణయం





**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో సమావేశమైన కూటమి తొలి కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దాదాపు నాలుగు గంటల పాటు జరిగిన మంత్రివర్గ భేటీలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా సీఎం చంద్రబాబు తొలి ఐదు సంతకాలపై వేర్వేరుగా చర్చ జరిగింది. ఇందులో మెగా డీఎస్సీ నిర్వహణ, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు, పెన్షన్ల పెంపు, నైపుణ్యాల గణనకు మంత్రివర్గం 6లో

## స్కాన్ చేయండి..
## సలహాలు ఇవ్వండి
**- పాలనలో పవన్ మార్క్**




**అమరావతి (ప్రశ్న న్యూస్)** డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాలనలో తన మార్క్ చూపిస్తున్నారు. చంద్రబాబు మంత్రివర్గంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించారు. అలాగే జనసేనకు చెందిన తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌కు పౌరసరఫరాశాఖ, నిడదవోలు ఎమ్మెల్యే కందుల దుర్గేష్‌లకు సినిమాటోగ్రఫీ, టూరిజం శాఖలు కేటాయించారు. అయితే డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రివ్యూలు, సమీక్షలతో అధికారులను 6లో

### పాలనా, ప్రక్షాళన దిశగా
## తెలంగాణ సర్కార్
**- భారీగా ఐఏఎస్‌ల స్థాన చలనం**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కమిషనర్ గా ఐఏఎస్ అధికారి ఆమ్రపాలిని తెలంగాణ సర్కారు నియమించింది. ఈమేరకు సోమవారం మధ్యాహ్నం తెలంగాణ సీఎస్ 6లో

### పీఎంను మించిన
## వైఎస్ జగన్ సెక్యూరిటీ
**- ఏపీ ప్రభుత్వం ఎంక్వైరీ.?**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చాక వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన అవకతవకలు, అక్రమాలపై దృష్టి సారించింది. వైసీపీకి కొమ్ము కాసిన అధికారులను ఇప్పటికే దూరం పెట్టింది. తాజాగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భద్రతపై వచ్చిన ఆరోపణపై దృష్టిసారించింది. జగన్ సీఎంగా ఉన్నప్పుడు ఎక్కడా లేని విధంగా మితిమీరిన భద్రత ఏర్పాటు చేసుకున్నారంటూ 6లో

## తెలంగాణలో త్వరలో కొత్త విద్యుత్ పాలసీ
**- శ్రీశైలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



శ్రీశైలం (ప్రశ్న న్యూస్) శ్రీశైలంలో అగ్ని ప్రమాదంలో మరమ్మతుకు గురైన యూనిట్ 4 పనులకు టెండర్లు పిలవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క జెన్కో అధికారులను ఆదేశించారు. తెలంగాణలో త్వరలో కొత్త విద్యుత్ పాలసీ తెస్తామన్నారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ హైడెల్ పవర్ జనరేషన్ ప్రాజెక్టులో 6లో

## కాంగ్రెస్‌లో చేరికల సైడ్ ఎఫెక్టులు
**- ఎమ్మెల్యే సంజయ్ చేరికపై జీవన్ రెడ్డి అలక**



**జగిత్యాల (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్ సైడ్ ఎఫెక్టులు ఆ పార్టీకి కనిపిస్తున్నాయి. కొత్తగా చేరే వారి వల్ల కొత్త కొత్త సమస్యలు వస్తున్నాయి. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కేసీఆర్ కుటుంబానికి 6లో

## తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శివ తేజ గంగ పుత్ర కు నంది పురస్కారాలు




**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** హైదరాబాదులో రవీంద్ర భారతి లో తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంది పురస్కారాలు అవార్డులను అందుకున్న పూస యమునా రాణి శివతేజ గంగపుత్ర టీ ఎం బి ఎం వ ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖ్యఅతిథితులైన తెలంగాణ శాసన కౌన్సిలర్ డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ ముదిరాజ్ హీరో సుమన్ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఎమ్మెల్సీ ఎల్ రమణ ఈ ప్రోగ్రాం కి హాజరైన మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బడాబాబుల కోసమే కేంద్రం కొత్త పాలసీ
## - నయీమ్ ఖురేషి


**బొగ్గుగనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా**

**అన్ని యూనియన్ లు పోరాడాలి**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) బొగ్గుగనుల వేలాన్ని, ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి తెలిపారు. బొగ్గుగనుల ప్రైవేటీకరణ లేదన్న మోడీ దేశ ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వరంగాన్ని నిర్వీర్యం చేస్తూ, మిత్రుల కోసం ప్రైవేటీకరణ గేట్లు ఎత్తారని ఆరోపించారు. తెలంగాణకు చెందిన కిషన్ రెడ్డికి బొగ్గుగనుల శాఖ కేటాయించి, మన కంటిని మన వేలితోనే పొడుస్తున్నట్లు కిషన్ రెడ్డి ద్వారా ఈ వేలం తంతు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణా బిడ్డగా కిషన్ రెడ్డి ఈ ప్రయత్నాన్ని అడ్డుకోవాలని ఖురేషి హితవు పలికారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపరిచేందుకు మంత్రిగా కిషన్ రెడ్డి కృషి చేయాల్సిందిపోయి మోడీ చెప్పినట్లు తలూపి, బొగ్గుగనుల వేలాన్ని చేపట్టడం విచారకరమని ఇప్పటికైనా కిషన్ రెడ్డి వేలాన్ని నిలిపివేయాలని కోరారు. బిడ్ లో సింగరేణి సైతం పాల్గొనేలా చేయటం సిగ్గుచేటని రాష్ట్రంలో ఉన్న బొగ్గుగనులను సింగరేణికి కేటాయించాలని, దీనివల్ల ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రైవేట్ పరం చేసిన సత్తుపల్లి, కోయగూడెం, రామకృష్ణపురం ఓసీలను తిరిగి సింగరేణి సంస్థకే అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి ఉద్యోగులు, కార్మికులు నానాటికి తగ్గిపోతున్నారని, వేలం వల్ల కొలబెల్ట్ ఏరియాలో నిరుద్యోగులు పెరిగి, అనేక సమస్యలు ఉత్పన్నం అవుతాయని, తెలంగాణ బిడ్డగా కిషన్ రెడ్డి తెలంగాణ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగేలా చూడటం ఆపేసి ఇలా గండి కొట్టారాదన్నారు. సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకమైన నేపథ్యంలో గుర్తింపు, ప్రాతినిధ్య యూనియన్ సంఘాలు పోరాటాల ద్వారా సింగరేణిని రక్షించుకోవాలని కోరారు. ఈ పోరాటంలో అందరం భాగస్వాములం అవుదామన్నారు.

## మీరిచ్చిన ఈ చేయూత
## జన్మజన్మలకు మర్చిపోలేనిది
**- బండి సంజయ్ ఎమోషనల్ పోస్ట్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కరీంనగర్ ఎంపీగా వరుసగా రెండోసారి ఎంపీగా ఎన్నికైన బండి సంజయ్ కుమార్ సోమవారం పార్లమెంట్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. అయితే మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ప్రమాణం చేసిన బండి సంజయ్ పార్లమెంట్‌లో లోక్‌సభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. తెలుగులో ప్రమాణ స్వీకారం చేసిన బండి సంజయ్ ఆ తర్వాత ట్విట్టర్ వేదికగా ఎమోషనల్ పోస్ట్ చేశారు."గౌరవ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నమస్కారం.! రెండోసారి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యునిగా ప్రమాణం చేసానంటే అది మీరందించిన చేయూత, మీరిచ్చిన బలం. నిరంతరం భారతమాత సేవలో నిమగ్నమయ్యేందుకు, వికసిత భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో నాకు రెండవసారి కూడా ఈ అవకాశాన్ని మీరందించారు. మీరిచ్చిన ఈ చేయూత జన్మజన్మలకు మర్చిపోలేనిది. మీ ఆశలకు ప్రతిరూపంగా, మీ ఆశయాలను తీర్చుకునే వారధిగా నేను ఉపయోగపడతానని, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా మీకు విన్నవించుకుంటున్నాను. మీ ఆశయాలకు అనుగుణంగా మసులుకొంటానని, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ, మీ సమస్యల పరిష్కారంలో ముందుంటానని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. అలాగే ఈ అవకాశం ఇచ్చిన గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డితో పాటు.. అహర్నిశలు శ్రమించిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, నన్ను కుటుంబంలో చిన్న కొడుకుగా ఆదరించి, అక్కున చేర్చుకున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను." అంటూ భావోద్వేగంతో ట్వీట్ చేశారు బండి సంజయ్.

# గూడూరు డివిజన్ లో శృతి మించుతున్న
# "సోషల్ మీడియా "సైకో"ల ఆకృత్యాలు

**- అనేక మంది జీవితాలతో చెలగాటం**

**- బ్లాక్ మెయిలింగ్ ముఠాల వేధింపులకు వేదికగా సామాజిక మాధ్యమాలు**

**- పోలీసులకు తప్పని బ్లాక్ మెయిలింగ్ ఒత్తిడులు**

**- జిల్లా ఎస్పీ వారు దృష్టి సారించండి ప్రజల వేడుకోలు**

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** గూడూరడివిజన్ కేంద్రమైన గూడూరు ప్రాంతం కేంద్రం గా సోషల్ మీడియా సైకోల ఆగడాలు శృతిమించుతున్నాయి. వాట్సాప్, పేస్ బుక్ సౌకర్యం ఉన్న మొబైల్ చేతిలో ఉంటే చాలు ఎవరినైనా బ్లాక్ మెయిల్ చేసేయవచ్చు. ఇతరుల గౌరవ, కీర్తి ప్రతిష్ట లే వారి అక్రమ సంపాదన కు పెట్టుబడి.అడ్డొస్తే ఎవరైనా సోషల్ మీడియా ద్వారా అసత్య ఆరోపణలు తో బజారున పడాల్సిందే. నకిలీ సిమ్ లను వినియోగిస్తూ నకిలీ వాట్సాప్,పేస్ బుక్ అకౌంట్స్ తో సామన్యుల నుంచి అధికారులను భయపెట్టడం వసూళ్లకు పాల్పడడం పబ్బం గడుపుకోవడం తో కాలం గడిపేస్తున్నారు. ఈ సోషల్ మీడియా బ్లాక్ మెయిలర్స్ మాట వినకపోతే నకిలీ సిమ్ లతో ఉన్నతధికారులకు తప్పుడు సమాచారం ఇవ్వడం ద్వారా దారికి తెచ్చుకుంటున్నారు. వివిధ రంగాల ప్రముఖులను లక్ష్యం గా చేసుకుని అక్రమ వసూళ్లు చేసుకుంటున్నారు.వారి బెదిరింపు ఒత్తిళ్లకు పోలీస్ అధికారులూ మినహాయింపు కాదు.వీరిని చూసి అనేక మంది యువత కూడా పెడదారి పడుతున్నారు. సోషల్ మీడియా లో ఎటువంటి పోస్ట్ లు పెట్టినా పోలీసుల చర్యల పరిధిలోకి రాదనే అవగాహనా లోపం,పెట్టే వారిపై ఎటువంటి చర్యలు ఉండడం లేదనే ధీమాతో సోషల్ మీడియా లో చట్ట విరుద్ధమైన చర్యలకు ఉపక్రమిస్తున్నారు.ఇటీవల కాలంలో గూడూరు డివిజన్ పరిధిలోని వాట్సాప్ గ్రూప్ లలో బ్లాక్ మెయిలర్స్ పోస్టింగ్ లు చూస్తున్న సామాన్యులు పోలీసుల ప్రేక్షక పాత్రపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే క్రమంలో నిన్నటికి మొన్న గూడూరు మండలం పరిధిలో ఓ గ్రామంలో జరిగిన ఓ బాలిక సంఘటన విషయం ను చూస్తే సోషల్ మీడియా చట్టాల పై యువకులకు ఎటువంటి అవగాహనఅభిప్రాయం ఉందో అర్థం అవుతోంది. జీవితం తో చెలగాటమాడేలా జరిగిన ఈ దురదృష్టకర సంఘటనకు సోషల్ మీడియా వికృత రూపాన్ని



ఇచ్చింది. "నేటి తరం యువత"కు "సోషల్ మీడియా సైకో"లు ఎలాంటి ప్రవృత్తిని నేర్పిస్తున్నారో ఇలాంటి సంస్కృతి ఎలాంటి పరిణామలకు దారితీస్తుందో పోలీసులు దృష్టి సారించాల్సి వుంది.గూడూరు ప్రాంత బ్లాక్ మెయిలర్స్ ను నియంత్రించలేమని స్థానిక పోలీస్ అధికారులు చేతులెత్తేస్తున్నారు.

జిల్లా పోలీస్ బాస్ ఎస్పీ , గూడూరు ప్రాంత పోలీస్ కు అవసరమైన ధైర్యాన్ని ఇచ్చి సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.సమాజం లోని పౌరులు స్వేచ్ఛ గా జీవించేందుకు సోషల్ మీడియా వేదికగా సాగుతున్న



వేదింపులను నియంత్రణ చేయాలని గూడూరు ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

### ఐటీ చట్టం ప్రకారం శిక్ష తప్పదు..

సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకరమైన, చట్టవిరుద్ధమైన పోస్టులు పెట్టేవారిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం-2000ప్రకారం చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఓ వర్గాన్ని కించపరుస్తూ పోస్ట్ చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో పుకార్లు ప్రచారం చేసినా జైలుకు వెళ్లాల్సి ఉంటుందంటున్నారు.

అలాంటివారికి జైలు శిక్ష, జరిమానాతోపాటు కేసు తీవ్రతను బట్టి జీవిత ఖైదు పడే అవకాశం కూడా ఉంటుందని పేర్కొంటున్నారు. అదేవిధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు, వచ్చిన పోస్టులను ఫార్వర్డ్ చేసేముందు అవి నిజమా కాదా అని ఒకసారి ఆలోచించుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

## లోకేష్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసిన ఫ్యాఫ్టో సంఘ నాయుకులు



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) నూతన విద్యాశాఖా మంత్రి నారాలోకేష్ బాబు ను సోమవారం విజయవాడలోని మంత్రి చాంబర్లో ఫ్యాఫ్టో చైర్మన్ ఎల్ సాయి శ్రీనివాస్,సెక్రటరీ జనరల్ ఎస్ చిరంజీవులు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం దీర్ఘ కాలంగా పరిష్కారం కానీ ప్రభుత్వ ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రం అందించారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు**

**విద్యార్థులకు పుస్తకాల అందజేత**



ఓజిలి (ప్రశ్న న్యూస్) సమాజంలో విద్య ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనిచదువుతోనే మంచి భవిష్యత్తు సాధ్యమని ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు అన్నారు. సోమవారం ఓజిలి మండలం లోని కున్నేపల్లి జడ్పీ హైస్కూల్లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఓజిలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వంలో చదువుకు పెద్ద పీట వేస్తారని రాష్ట్రాన్ని విద్యా రంగంలో నెంబర్ వన్ గా నిలబెడతారని ఆయన అన్నారు.
ప్రభుత్వ పాఠశాల్లో ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నారని చెప్పారు. నేటి సమాజంలో అన్ని రంగాల్లో ఉన్నత స్థానాల్లో నిలిచిన ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించిన వారేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగా పురోభివృద్ధికి పెద్దపేట వేస్తున్నదని ఆయన తెలిపారు.

పేద విద్యార్థులకు మెరుగైన వసతులతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తున్నదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు,సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సారధ్యంలో వసతులు, సదుపాయాలతో పాటు బోధనలో విప్లవాత్మక మార్పులకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎందరో ఉన్నత శిఖరాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా
## - ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**పోలవరం ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు పసుపులేటి అనిల్.**

**ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన పసుపులేటి అనిల్**

**పోలవరం (ప్రశ్న న్యూస్)** పోలవరం నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. సోమవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును జీలుగుమిల్లి క్యాంపు కార్యాలయంలో పోలవరం జనసేన నాయకులు పసుపులేటి అనిల్ మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించి, బొకేను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు.



## తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి

**- శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఆశించాను**

**- శ్రీశైలం హైడల్ ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి సమీక్ష**

**- తెలంగాణలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవు**

**- శ్రీశైలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**





శ్రీశైలం ( ప్రశ్న న్యూస్) ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్న వారి అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సోమవారం ఆయన కుటుంబ సభ్యుల తో పాటు, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, రాజేష్, మెగా రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి శ్రీశైల మల్లికార్జున దర్శనం చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇరు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి, ఋతుపవనాలు బలంగా వీచాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆ దేవుని ప్రార్థించాను అని తెలిపారు. కరువు కాటకాలు అనేవి లేకుండా అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఋతుపవనాలు రాకముందే శ్రీశైలం హైడల్ ప్రాజెక్టును సమీక్షించి తద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన పర్యటన ఉద్దేశం అన్నారు. నాటి కాంగ్రెస్ పెద్దలు ముందుచూపుతో నిర్మించిన బహుళార్థక సార్థక ప్రాజెక్టుతో మన జీవితాల్లో వెలుగులు నిండాయి. అమర జీవులకు నివాళులు అన్నారు. శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా అత్యధిక స్థాయిలో విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవు, 2029-30 వరకు కావలసిన విద్యుత్తు తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులో ఉందని ఆయన తెలిపారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన ఇందిరాగాంధీ

## - నాటి నుండి బ్లాక్ డే(చీకటి రోజు)గా బీజేపీ నిరసనలు

ఎన్నో సంవత్సరాలు రాజ్యాంగ సభ, రాజ్యాంగ పరిషత్తు ద్వారా ఏర్పడిన భారత రాజ్యాంగాన్ని నాటి ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ అపహాస్యం చేసి అధికార దుర్వినియోగంతో ప్రజల యొక్క ప్రాథమిక హక్కులకు విఘాతం కల్పించిన నేటి రోజునే బ్లాక్ డే(చీకటి రోజు)గా మనం పిలుస్తున్నాం. 1975 జూన్ 25వ తేదీన అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని విధించి వివిధ రాజకీయ పార్టీల, ప్రజల హక్కులను పూర్తిగా కాలరాసి నియంతృత్వ పోకడలతో అవసరం లేకున్నా దేశంలో అంతర్యుద్ధం అనే అంశాన్ని ఆధారంగా చేసుకుని భారత రాజ్యాంగం ఆర్టికల్ 352 ప్రకారం భారత దేశంలో ఎమర్జెన్సీ విధించారు. దీని ఫలితంగా స్వాతంత్ర్యం నుండి ఏకఛత్రాధిపత్యంతో దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమి చవిచూసి 1977లో మొట్టమొదటిగా దేశంలో కాంగ్రెసేతర ప్రభుత్వం జనతా పార్టీ నేతృత్వంలో ఏర్పడింది. ఈ కారణంగా భారతీయ జనతా పార్టీ అప్పటి నుండి ఈ రోజును బ్లాక్ డేగా అభివర్ణించి ప్రతి సంవత్సరం నిరసన వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలో అసలు బ్లాక్ డే అంటే ఏమిటి.. ఏ పరిస్థితుల్లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించారు అనే విషయాల గురించి తెలుసుకుందాం. 1971లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాయ్‌బరేలి లోక్‌సభ నియోజకవర్గంలో ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్టీ తరఫున అదేవిధంగా వారికి ప్రత్యర్థిగా రాజ్ నారాయణ పోటీ చేయగా ఇందిరాగాంధీ గెలిచారు. ఓడిపోయిన రాజ్ నారాయణ ఇందిరాగాంధీ తన అధికారాన్ని అడ్డు పెట్టుకుని ప్రభుత్వ యంత్రాంగాన్ని, సామాగ్రిని, అధికారులను చట్ట విరుద్ధంగా ఎన్నికల్లో ఉపయోగించి గెలిచారని అలహాబాద్ హైకోర్టులో కేసు వేశారు. ఇందిరాగాంధీపై సుమారు 14 అభియోగాలు మోపితే కోర్టు 12 అభియోగాలను కొట్టివేసి రెండు అభియోగాలు నిజంగా జరిగాయని నిర్ధారించి ఇందిరాగాంధీ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, ఆమె ఎన్నిక చెల్లదని అంతేకాకుండా ఆరు సంవత్సరాల వరకు ఏ విధమైన ఎన్నికల్లో కూడా పోటీ చేయడానికి ఇందిరాగాంధీ అనర్హురాలని తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో ఇందిరాగాంధీ సుప్రీంకోర్టులో ఈ కేసును సవాల్ చేశారు. సుప్రీంకోర్టు అలహాబాద్ ఇచ్చిన తీర్పునే సమర్థించింది. కానీ తదుపరి విచారణ పూర్తయ్యే వరకు ఇందిరాగాంధీ పదవిలో కొనసాగవచ్చని మరొక ప్రధానమంత్రిని కాంగ్రెస్ పార్టీ నియమించుకోవడానికి 20 రోజుల సమయాన్ని ఇచ్చింది. ఇదంతా తనకు విరుద్ధంగా ఉందని భావించిన ఇందిరాగాంధీ అప్పటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అహ్మద్‌చే ఎమర్జెన్సీని నేటి ఈ రోజున విధింపజేసింది. 1962, 1971లో ఎమర్జెన్సీని విధించగా అప్పుడున్న యుద్ధ వాతావరణం ఒకసారి చైనాతో మరోసారి పాకిస్తాన్‌తో సంభవించాయి కావున ఎమర్జెన్సీని విధించారు. కానీ తమ యొక్క పదవి పోతుందని నిరాశతో ప్రజల యొక్క ప్రాథమిక హక్కులకు భంగం కలిగించి నిరంకుశత్వ పోకడలతో ఎమర్జెన్సీని విధింపజేసింది. దీంతో ఆ రోజుల్లో పత్రిక స్వేచ్ఛకు సైతం విఘాతం కలిగింది. అనేకవేల మంది నాయకులను జైల్లో వేసి రకరకాలుగా హింసించింది. ఇదే సమయంలో అటల్ బిహారీ వాజ్‌పాయ్, చరణ్ సింగ్, మొరార్జీ దేశాయ్, జయప్రకాష్ నారాయణ తదితరులు జైలు పాలయ్యారు. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం అయినటువంటి భారత రాజ్యాంగం అపహాస్యం పాలై భారత పౌరులకు ఉన్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంలను ఇందిరా గాంధీ తోసిపుచ్చింది. కావున ఆ రోజులను చీకటి రోజులు అని ఎమర్జెన్సీ విధించిన ఈ రోజునే బ్లాక్ డేగా భారతీయ జనతా పార్టీ అభివర్ణించి అప్పటినుంచి దేశవ్యాప్తంగా నేటి రోజున నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఏది ఏమైనా మహానుభావులు



నిర్మించిన భారత రాజ్యాంగం భారత పౌరులకు నిజమైన స్వేచ్ఛ, సమానత్వాన్ని ఎల్లప్పుడూ కలిగించాలని, భారత రాజ్యాంగం పరిఢవిల్లాలని కోరుకుంటూ అలాంటి చీకటి రోజు మళ్లీ రాకుండా ఉండాలని ఆశిద్దాం..!

**జై భారత్.. జై జై భారత్.. భారత్ మాతాకీ జై!**

**రచన : డాక్టర్ దాసి నాగరాజు(ఎంఏ, ఎంఫిల్)**
**బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి**

# సచివాలయాల సిబ్బందితో పెన్షన్ పంపిణీ

### - వాలంటీర్ల భవిష్యత్తేమిటి.?

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ లో వాలంటీర్ల భవితవ్యంపై ఇంకా స్పష్టత రావడం లేదు. కోడ్ ఉన్న కారణంగా గత నాలుగు నెలలుగా వారు పెన్షన్ పంపిణీ చేయలేకపోయారు. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో పెన్షన్లను సచివాలయాల సిబ్బంది ద్వారా పంపిణీ చేయాలని నిర్ణయించారు. మరి వాలంటీర్లకు ఎలాంటి బాధ్యతలు ఇస్తారన్నదానిపై స్పష్టత లేదు.

### సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి పెన్షన్లు

ఏపీలో వృద్ధాప్య పెన్షన్లు, ఇతర పింఛన్లు పొందే వారికి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇక బ్యాంకుల వద్దకు వెళ్లాల్సిన పని లేదని.. ఒకటో తేదీన ఉదయమే సచివాలయాల సిబ్బంది వచ్చి వారికి పెన్షన్లు పంపిణీ చేస్తారు. వచ్చే నెల అంటే జూలై ఒకటో తేదీన ఒక్కో పెన్షన్ లబ్దిదారునికి ఏడు వేలు ఇస్తారు. ఆగస్టు ఒకటో తేదీ నుంచి నాలుగు వేల చొప్పున ఇస్తారు. గతంలో వాలంటీర్లు ఉదయమే వచ్చి పెన్షన్లు పంపిణీ చేసేవారు. కానీ ఈ సారి పెన్షన్ల విషయంలో వాలంటీర్ల ప్రమేయం లేకుండా చేయాలని కేబినెట్ లో నిర్ణయించారు.

### ప్రతి 2వేల మంది జనాభాకు ఓ సచివాలయం

ఏపీలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామ సచివాలయాల వ్యవస్థను.. వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసింది. వాలంటీర్లు ప్రధానంగా వృద్ధుల పెన్షన్ ను పంపిణీ చేస్తూంటారు. ఇక నుంచి ఈ బాధ్యతను గ్రామ సచివాలయ ఉద్యోగులు నిర్వర్తిస్తారు. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో మెజారిటీ కలెక్టర్లు సచివాలయ సిబ్బందితో ఇంటింటికీ పింఛన్లు ఇవ్వవచ్చని అప్పటి ప్రభుత్వానికి సూచించారు. అయితే అప్పటి ప్రభుత్వం బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించుకుంది. ఇప్పుడు చంద్రబాబు ప్రతి సచివాలయం పరిధిలోనూ ఇంటింటికీ వెళ్లి ఇవ్వాలని నిర్ణయంచారు. గ్రామ సచివాలయాల్లో పది మంది ఉద్యోగులు తమ పరిధిలోని లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేయాల్సి ఉంటుంది.

### మరి వాలంటీర్లను ఏం చేస్తారు.?

వాలంటీర్ల భవిష్యత్ ఏమిటన్నదానిపై ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. జీతం పదివేలకు పెంచుతామని చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అయితే రాజకీయ ఒత్తిళ్ల కారణంగా రెండున్నర లక్షల మంది వాలంటీర్లలో సగానికిపైగారాజీనమా చేశారు. వారంతా ఇప్పుడు మళ్లీ తమను



తీసుకోవాలని కోరుతున్నారు. బలవంతంగా రాజీనామాలు చేయించారని వైసీపీ నేతలపై ఫిర్యాదులు చేస్తున్నారు. వాలంటీర్ల ప్రధాన విధి పెన్,న్లు పంపిణీ చేయడం. అది కూడా సచివాలయ ఉద్యోగులకే ఇవ్వడంతో వాలంటీర్లను ప్రభుత్వం ఏం చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత వారిని విధుల నుంచి తప్పించడంతో అప్పటి నుంచి వారికి పని లేదు. జీతాలు కూడా ఇవ్వడం లేదు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా వాలంటీర్లకు ఇంకా ఏ పని చెప్పడం లేదు. పెన్షన్ల పంపిణీ బాధ్యతలు కూడా ఇవ్వకపోవడంతో తమ పరిస్థితి ఏమిటన్న ఆందోళనలో వాలంటీర్లు కనిపిస్తున్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్‌పై పూల వర్షం

**- ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కు ఘన స్వాగతం పలికిన తెదేపా నాయకులు - గూడూరులో భారీ విజయోత్సవ ర్యాలీ**
**- వేలాదిగా పాల్గొన్న తెదేపా శ్రేణులు, అభిమానులు - టీడీపీలో చేరే ప్రయత్నాలు విరమించుకోండి - వైసీపీ నాయకులకు ఎమ్మెల్యే హితవు**
**- కక్షసాధింపులు కాదు అభివృద్ధే ముఖ్యం- ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్**





**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టాక తొలిసారి గూడూరు నియోజకవర్గానికి వెళ్లిన ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కూపార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఆనందంతో అభిమానులు బైకులు, కార్లతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. శ్రేణులు టపాసులు కాల్చుతూ భారీ గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కనీవిని ఎరుగని రీతిలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో బ్రహ్మరథం పట్టి, భారీ గజమాలతో, మంగళ వాయిద్యాలతో, డీజే లతో,కర్పూర హారతులతో, పూల వర్షం కురిపిస్తూ వేలాదిగా పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలికారు.తనపై నమ్మకంతో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని, నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలందరి అందించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసి తొలి నా గూడూరు రావడంతో వియోత్సవ ర్యాలీని సోమవారం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్, గాంధీజీ, అంబేద్కర్ విగ్రహాలకు నివాళ్లుఅర్పించారు. ఆర్టీసీ డిపో నుండి దూడలకాలువ, విఘ్నేశ్వరపురం, సంఘం థియేటర్ కూడలి, బజారువీధి, రాజీవీధి, గడియార స్తంభం కూడలి మీదుగా గమళ్లపాలెంలోని తెదేపా కార్యాలయం వర భారీ ర్యాలీ చేశారు. దారి పొడువున గజమాలలతో, బాణా సంచా మోతలు, తీన్మార్ దరువులతో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గూడూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ తన విజయానికి కష్టపడి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.వైసీపీ నాయకులు టీడీపిలోకి చేరే ప్రయత్నాల్లో ఉన్నారని, ఆ ప్రయత్నాలు మానుకోవాలని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హితవు పలికారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు చేరుకున్న ఎమ్మెల్యేకు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. గూడూరు జాతీయ రహదారి నుండి పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్దకు భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ శ్రేణులు బాణా సంచా కాలుస్తూ, డీజే సౌండ్స్ నడుమ భారీ గజ మాలలతో అడుగడుగునా ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తల కృషి వల్లే టీడీపీకి మంచి మెజారిటీ వచ్చిందన్నారు. నా గెలుపుకు పనిచేసిన అన్ని వర్గాల వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. నా గెలుపులో టిడిపి, జనసేన, బిజెపి నాయకుల సమిష్టి కృషి ఉందని తెలిపారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టడం తన అభిమతం కాదన్నారు. గూడూరు అభివృద్ధే లక్ష్యంగా మందుకెళుతామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రజల ఆశలను వమ్ము చేయకుండా ఐదేళ్లు పాలన కొనసాగిస్తామని అన్నారు. విజయోత్సవ సంబరాలలో తానంకి





నానాజీ, శీలం కిరణ్ కుమార్, చాన్ బాష, అబ్దుల్ రహీం, బిల్లు చెంచురామయ్య, పిట్టి నాగరాజు, వాటంబేటి శివ కుమార్, హరి కుమార్, అల్లీహుస్సేన్, సద్దాం హుస్సేన్, శివ ప్రసాద్ గౌడ్, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## తన భూమిని ఇతరులకు పట్టా చేశారని.. కలక్టరేట్ భవనం పైకిక్కి రైతు ఆత్మహత్యయత్నం

**జనగామ** పసరమట్ల గ్రామానికి చెందిన నిమ్మల నర్సింగరావు అనే రైతు కలెక్టరేట్ బిల్డింగ్ ఎక్కి పురుగు మందు తాగాడు. తాము బతికి ఉన్నప్పటికీ చనిపోయారంటూ తమ భూమిని ఇతరులకు పట్టా చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితుడిని ఆసుపత్రికి తరలించారు

## వెలివేసారు..వేధిస్తున్నారు

**విస్సన్నపేట** విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామంలో తమను కులం నుండి వెలివేసామని సమీపములోని వారు వేధిస్తున్నారని ముల్లంగి నాగుల్ మీరా ఆవేదన వ్యక్తం చేసింది. ఇంటి వద్ద నాగుల్ మీరా సోమవారం మాట్లాడుతూ తన తండ్రి చనిపోయారని, భర్త వదిలివేయడంతో ముగ్గురు ఆడపిల్లలతో వృద్ధురాలు అయిన తల్లి వద్దనే జీవిస్తున్నట్లు చెప్పింది. ప్రైవేటు ఉద్యోగం చేసుకొని జీవిస్తుంటే, కొందరు వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తోంది. తమ కుటుంబానికి మగతోడు లేకపోవడంతో పేరా బత్తుల రాము, పేరా బత్తుల చింటూ, పేరబత్తుల వెంకటేశ్వరరావు, పెరబత్తుల కుటుంబరావు, పెరబత్తుల. కుర్మయ్య, కరబత్తుల వినోద్ కుమార్ తన పిల్లలను కూడా బూతులు తిడుతూ, కులం నుండి వెలివేసాము, ఎలా బతుకుతారో చూస్తామంటూ బెదిరించారని గోడు వెళ్ళబోసుకుంది. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశామని, ఉన్నతాధికారులకు సమాచారం అందించామని తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

## నూతన కలెక్టర్ బాధ్యతలు స్వీకరణ

**కాకినాడ** కాకినాడ జిల్లా నూతన కలెక్టర్ గా షగిలి షన్మోహన్ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా పిండాల చెరువు వద్దగల ఉన్న బాలాత్రిపుర అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన కలెక్టరకు కార్యాలయం ఉద్యోగులు,జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు అనంతరం తన ఛాంబర్ లో కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ వంటి పేరున్న ప్రాంతంలో పనిచేయడం సంతోషంగా ఉందనిముందు పనిచేసిన వారి సలహాలు తీసుకుని ముందుకు వెళ్తానని అన్నారు. జిల్లాలో డయేరియా నివారణకు పూర్తి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని, ముఖ్యమంత్రి అమలు చేయబోతున్న పథకాలను జిల్లా ప్రజలకు చేరువయ్యాల ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు.

## ఎకో టూరిజం పేరుతో పర్యావరణాన్ని నాశనం చెయ్యొద్దు

**- అది భావి తరాలకు ముప్పు**
**- ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ హెచ్చరిక**

**హైదరాబాద్** కొద్దిమంది ఆనందం కోసం ఏకో టూరిజం పేరుతో మిగిలిన అడవులను నాశనం చేయొద్దని , రాష్ట్ర ప్రభుత్వం అడవుల్లో ప్రకృతి పర్యాటకం అభివృద్ధి ఆలోచన తక్షణమే మానుకోవాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది. ప్రకృతికి, వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూస్తామని పర్యావరణ మంత్రి కొండా సురేఖ పేర్కొనడం విడ్డూరంగా ఉందని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు రంగయ్య, గౌరవ అధ్యక్షులు లక్ష్మీనారాయణ తదితరులు కౌన్సిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా జరిగిన అడవుల విధ్వంసంతో ప్రకృతి సమతుల్యత కోల్పోయి, జీవవైవిధ్యం దెబ్బతిని అనేక వాతావరణ సమస్యలు ఎదురవుతున్నా పట్టించుకోకుండా మరింత నష్టం చేసేలా ఎకో టూరిజానికి పూనుకోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఏకో టూరిజంతో పర్యావరణ విధ్వంసానికి కారణం కావద్దని వారు హెచ్చరించారు. టూరిజం పేరుతో అడవుల్లోకి ద్వారాలు తెరిస్తే ఆపడం ప్రభుత్వ తరం కాదన్నారు. అనేక ప్రభుత్వ వ్యవస్థలున్నా మైదాన ప్రాంతంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లాంటి వాటి కట్టడి మాటలకే పరిమితం అయ్యిందని , అలాంటిది ఎకో టూరిజం పేరుతో అడవుల్లో జరిగే నష్టాన్ని ఎలా ఆపుతారని వారు సూటిగా ప్రశ్నించారు. ప్రకృతి టూరిజంలో వ్యాపార దృక్పథం మాత్రమే కనిపిస్తుందని, భావితరాలను కాపాడాల్సిన ప్రభుత్వ బాధ్యత కనిపించడం లేదని విమర్శించారు. అడవుల రక్షణ - పర్యావరణ పరిరక్షణ అనేది భావితరాల మనుగడకు సంబంధించిన విషయం అన్న వాస్తవం ప్రభుత్వం మరువరాదని గుర్తు చేశారు. ప్రజలు ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకున్నారని. కానీ పర్యావరణ రక్షణ బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పుకోవడం సరికాదని వారు హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం ఎకో టూరిజం ఆలోచన మాని పర్యావరణ పరిరక్షణకు మరిన్ని పటిష్ట చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## టాస్క్ భవన నిర్మాణ నాణ్యతలో రాజీపడవద్దు

**- పనులు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి** టాస్క్ భవనం ఆధునీకరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం లోని టాస్క్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించి టాస్క్ భవనం ఆధునీకరణ పనులను తనిఖీ చేశారు. పెద్దపల్లి టాస్క్ భవన ఆధునీకరణ పనులను ఆసాంతం పరిశీలించిన కలెక్టర్, పనులు వేగవంతంచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ సౌకర్యవంతం గా, ఆకర్షణీయంగా టాస్క్ భవనం ఆధునీకరణ పనులు ఉండాలని, టాస్క్ భవనం ప్రాంగణంలో డయాస్ స్టేజి, విద్యార్థులు కూర్చునేందుకు వీలుగా కుర్చీలు గ్రానైట్ తో ఏర్పాటు చేయాలని, వీలైనంత త్వరగా భవన ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రస్తుతం కొనసాగుతున్న టాస్క్ సెంటర్ రూమ్ పనులను, పైప్ లైన్, పిఓపి పనులు, విద్యుత్ పనులను పరిశీలించిన కలెక్టర్ టాస్క్ ఆధునీకరణ పనులలో నాణ్యత అంశంలో ఎక్కడా రాజీపడవద్దని, నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, పి.ఆర్. - ఈ ఈ. గిరీష్ బాబు, పి.ఆర్. - డి. ఈ. శంకరయ్య, ఏపీఎం సంపత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై కేంద్రమంత్రి పెమ్మసాని సమీక్ష

**గుంటూరు** కేంద్ర, ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చిన నిధుల్ని వైకాపా ప్రభుత్వం దారి మళ్లించి, దుర్వినియోగం చేయడంతో గుంటూరు నగరంలో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని కేంద్రమంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో నిలిచిపోయిన అభివృద్ధి పనులపై కలెక్టరేట్‌లో స్థానిక ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు.

నగరంలో తాగునీరు సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రహదారులు, ఇతర పనులకు కేటాయించిన వందల కోట్లను గత ప్రభుత్వం దారి మళ్లించి ఖజానా ఖాళీ చేసిందని ఆరోపించారు. నిధుల సమీకరణకు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టి నిలిచిపోయిన పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. అర్ధాంతరంగా నిలిచిన పనుల్ని వెంటనే ప్రారంభించి, నగరవాసులకు కనీస సదుపాయాలు అందుబాటులోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు.

## మంత్రి సవితకు ఘనస్వాగతం

**అనంతపురం** రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రిగా బాధ్యతలు స్వీ కరించిన అనంతరం మొట్టమొదటగా అనంతపురం జిల్లాకు వచ్చిన మంత్రి సవితమ్మకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు.

బెంగళూరు నుంచి రోడ్డు మార్గాన పెనుకొండకు వస్తున్న ఆమెకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లు కుంట అంజినప్పతోపాటు టీడీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెను పూల మాల లతో సత్కరించారు. కార్యకర్తలు ఆమెతో కరచాలనం చేశారు.మంత్రిగా మొదటిసారిగా జిల్లాకు వచ్చిన సవితకు కార్యకర్తలు నాయకులు అభినందనలు తెలిపారు.

## విద్యార్థి బంధువులపై
# పాఠశాల యాజమాన్యం దాడి

**- అక్రమ అరెస్టులు చేస్తున్నారంటూ ఏబీవీపీ నాయకులు ఆరోపణ**

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మేధా హైస్కూల్లో గత శనివారం ఒక విద్యార్థి పాఠశాలలోని ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్కు గురయ్యాడు ఆ విద్యార్థి ప్రస్తుతం హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు ఈ విషయమై స్కూల్ యాజమాన్యం స్పందించడం లేదని ఈరోజు విద్యార్థి సంఘాలు మరియు విద్యార్థి యొక్క కుటుంబ సభ్యులు పాఠశాల వద్దకు చేరుకొని అక్కడ ధర్నా చేశారు ధర్నా చేస్తున్న సమయంలో స్కూల్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు స్కూల్ వద్దకు వచ్చి విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడం జరిగింది. విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేస్తున్న సమయంలో స్కూల్ యాజమాన్యంలో ఒక టీచర్ విద్యార్థుల యొక్క బంధువులపై దాడికి పాల్పడం వల్ల విద్యార్థి సంఘాలు మరియు బంధువులు ఆగ్రహానికి గురై పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు.పోలీసులు విద్యార్థి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## బేగంపేట్ ఎయిర్ పోర్టుకు బాంబు బెదిరింపు

**సికింద్రాబాద్** బేగంపేట ఎయిర్పోర్ట్ కు బాంబు బెదిరింపు వచ్చింది. బాంబు పెట్టినట్లుగా ఆగంతకుల నుంచి మెయిల్ వచ్చినట్లుగా సమాచారం. అప్రమత్తమైన అధికారులు బేగంపేట్ ఎయిర్ పోర్ట్ లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. విమానాశ్రయంతో పాటు పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు.

## హైదరాబాద్ పాతబస్తీలో గందరగోళం

**- మాతృశ్రీ కాలేజీలో ప్రారంభం కాని ఉద్యోగ పోటీ పరీక్ష**
**- అధికారుల నిర్లక్ష్యం అభ్యర్థులకు శాపం**
**- పరీక్షా కేంద్రం వద్ద తల్లిదండ్రుల ఆందోళన**

**హైదరాబాద్** సైదాబాద్ లోని మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఉదయం ఎఖుఖూఆ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నియామకాల కోసం నిర్వహించే పోటీ పరీక్ష 10 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండి అయితే రెండున్నర గంటల తర్వాత కూడా పరీక్ష ప్రారంభం కాకపోవటంతో అభ్యర్థులు అయోమయానికి గురయ్యారు దూరప్రాంతాల నుంచి వచ్చిన అభ్యర్థుల తల్లిదండ్రులు, బంధువులు పరీక్షా కేంద్రం వెలుపల ఆందోళనకు దిగారు వారికి మద్దతుగా ఆందోళనకు దిగిన బీజేపీ యువమోర్చా నాయకులు ధర్నా చేశారు. బీజేపీ యువమోర్చా నాయకులను సైదాబాద్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. అయితే పరీక్ష ప్రారంభం కాకపోవడానికి సాంకేతిక సమస్య కారణంగా తెలుస్తుంది. టీజీపీఎస్సీ తరపున పరీక్ష నిర్వహించాల్సిన టిసిఎస్ సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరించడం కారణంగా తెలుస్తుంది ఆన్లైన్ విధానంలో నిర్వహించాల్సిన పరీక్షకు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రంలో కంప్యూటర్లను సిద్ధం చేయాల్సి ఉంది. కానీ టిసిఎస్ వారు పరీక్ష నిర్వహించే సోమవారం ఉదయం కేంద్రానికి వచ్చి ఏర్పాట్లు వేయడం తో అవి పని చేయలేదు. అభ్యర్థుల ఆందోళన తెలుసుకున్న అధికారులు ఈ కేంద్రంలోని అభ్యర్థులకు పరీక్షను రీ షెడ్యూల్ చేశారు. ఈ మేరకు సంస్థ వెబ్సైట్లో సమాచారాన్ని పొందుపరిచారు.

# ఉస్మానియాలో జూడాల అందోళన

**హైదరాబాద్** తమ సమస్యల పరిష్కారం కోసం జూడాలు ఆందోళన బాట పట్టారు. విధులు బహిష్కరించి జూడాలు కోఠి ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఆందోళనకు దిగారు. గత ఆరు నెలలుగా తమకు స్టైఫండ్ సరైన సమయానికి రావడం లేదన్నారు. ఉస్మానియా హాస్పిటల్ నూతన భవనం నిర్మించాలని ఆరేళ్లుగా కోరుతున్నా... ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఉస్మానియా హాస్పిటల్ లో స్థలం లేక రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని...డాక్టర్లకు కూడా ఎలాంటి సౌకర్యాలు ఉండటం లేదని పేర్కొన్నారు. వైద్య విద్యార్థులకు సీట్లు పెంచుతున్నారు కానీ హాస్టల్స్ పెంచడం లేదని... ఇరుకు గదులలో తాము ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే వైద్యులకు రక్షణ లేకుండా పోయిందని... తరుచు వైద్యులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉస్మానియా నూతన భవనం తో పాటు , తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి , పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ సమ్మెను ఉధృతం చేస్తామని జూడాలు హెచ్చరించారు.

# కుప్పంలో వైసీపీకి భారీ షాక్..!

**- మంగళవారం కుప్పంకు రానున్న సీఎం చంద్రబాబు..**
**- రెండు రోజులు కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన..**
**- సీఎం చంద్రబాబు సమక్షంలో పలువురు వైసీపీ కీలక నేతలు పార్టీ వీడి టీడీపీలో చేరుతున్నట్లు సమాచారం.**

**చిత్తూరు** వైసీపీ జడ్పీటిసిలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు మరియు ముఖ్య నేతలు టీడీపీలో చేరుతున్నట్లు తెలిసింది. కుప్పంలో టీడీపీని కాళీ చేస్తామని గతంలో ఎమ్మెల్సీ భరత్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనేకమార్లు చెప్పారు. దీన్ని సవాల్ గా తీసుకున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తనదైన శైలిలో వ్యూహంతో ముందుకెళ్ళారు. ప్రస్తుతం కుప్పంకు చెందిన పలువురు వైసీపీ నేతలు టీడీపీ నాయకులకు టచ్ లోకి వచ్చినట్లు తెలుస్తోంది. కాగా, కుప్పంలో వైసిపిని వీడి భారీగా టీడీపీలోకి చేరుతారనే ప్రచారంతో కుప్పంలో వైసీపీకి గట్టి దెబ్బ తగిలేటట్లు తెలుస్తోంది. రెండు రోజులపాటు సీఎం చంద్రబాబు కుప్పంలో వుండబోతున్నారు. ఈ నేపథ్యంలో పలువురు వైకాపా నేతలు టీడీపీ లో చేరబోతున్నారు. వైసీపీ నేతలు టిడిపిలోకి చేరుతుండటంతో ఎమ్మెల్సీ శ్రీకాంత్ వ్యూహం ఫలించిందని చెప్పుకోవచ్చు..

# ఓయూలో ఉద్రిక్తత

**- దీక్ష చేసేందుకు ప్రయత్నించిన పలువురు విద్యార్థులు అరెస్ట్**

**హైదరాబాద్** ఉస్మానియా యూనివర్సిటీలో సోమవారం ఉద్రిక్తత నెలకొంది. గ్రూప్ 1 గ్రూప్ 2 పోస్టులు పెంచాలి. డీఎస్సీ ని వాయిదా వేసి మెగా డీఎస్సీ ని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ విద్యార్దులు దీక్షకు దిగారు. వారిని పోలీసులు అరెస్ట్ చేసారు. ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని విద్యార్దులు హెచ్చరించారు. అరెస్ట్ చేసిన విద్యార్థులను ఓయూ పీ ఎస్ కు తరలించారు

# రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**వికారాబాద్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మెన్న జరిగిన టీఎస్ పిఎస్సి ముట్టడిలో యువమె?ర్చ నాయకులపైన పోలీసులు విచక్షణ రహితంగా గాయపర్చడం పై ఈ రోజు తెలంగాణ లోని ప్రతి జిల్లాలో కూడా సీఎం దిష్టి బొమ్మలు దహనం చేయడం జరుగుతుందని అందులో బాగంగానే రోజు వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నిరుద్యోగులందరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మరియు సిఎం రేవంత్ రెడ్డి జాబ్ క్యాలండర్ విడుదల చేయలని వారు డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున నిరసనలు చేయాల్సి వస్తుందని తెలిపారు.

## కల్తీసారా దుర్ఘటనపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు మౌనం వహిస్తోంది

**న్యూ ఢిల్లీ** తమిళనాడులో ఇటీవల పెద్ద సంఖ్యలో ప్రజల మరణాలకు దారితీసిన కల్తీసారా దుర్ఘటనపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నిస్తూ బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా సోమవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు లేఖ రాశారు. తమిళనాడు కల్తీసారా దుర్ఘటన పూర్తిగా మానవ తప్పిదం వల్ల జరిగిన విషాదమని ఖర్గేకు రాసిన లేఖలో నడ్డా పేర్కొన్నారు. డిఎంకె సారథ్యంలోని అధికార ఇండియా కూటమికి, కల్తీసారా మాఫియాకు మధ్య బలమైన సంబంధాలు లేకుండా ఉండి ఉంటే 56 మంది ప్రాణాలు కాపాడి ఉండవచ్చని నడ్డా తెలిపారు.తమిళనాడులో గతంలో ఎన్నడూ లేని విధంగా జరిగిన అత్యంత ఘోరమైన కల్తీసారా దుర్ఘటన అనంతరం కల్లకురిచిలోని కరుణపురం గ్రామంలో ఎగసిపడుతున్న చిత మంటలకు సంబంధించిన చిత్రాలను చూసి యావద్దేశ ఆత్మసాక్షి క్షోభించిందని నడ్డా పేర్కొన్నారు. షెడ్యూల్డు కులాల జనాభా అధికంగా ఉన్న కరుణపురం పేదరికం, వివక్ష కారణంగా అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, ఇంతటి ఘోర విపత్తు జరిగిన తర్వాత కూడా కాంగ్రెస పార్టీ మౌన ముద్ర దాల్చడం తనను దిగ్భ్రాతికి గురిచేస్తోందని ఆయన ఖర్దేకు రాసిన లేఖలో పేర్కొన్నారు.తమిళనాడులో ఇటీవల జరిగిన కల్తీసారా దుర్ఘటనలో 56 మంది ప్రాణాలు కోల్పోగా 159 మంది ఆగసుపత్రి పాలయ్యారు.

## రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని
## నల్ల రిబ్బన్లతో కన్వేయన్స్ డ్రైవర్లు నిరసన

**- అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలు ఇప్పించాలి**

**మందమర్రి** మంచిర్యాల జిల్లా మందమర్రి డివిజన్ పరిధిలోని జియం ఆఫీసు, కెకె ఓసి, ఏరియా వర్క్ షాప్, కాసీపేట, కెకె 5,రెస్క్యూ ఆఫీసు, ఆర్ కె పి ఓసి లల్లో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్లు 2 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లు ధరించి విధులు నిర్వహించడం జరిగింది. కన్వేయన్స్ డ్రైవర్లకు 2 నెలలుగా వేతనాలు లేక ఆర్థికంగా కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారింది. వేతనాల కోసం ఓనర్లను అడిగిన బిల్లులు అయితేనే ఇస్తామంటు నెలలు గడుపుతున్నారు. అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు.

బిల్లులతో సంబంధం లేకుండా కార్మికులకు ప్రతి నెలా 7వ తేదిన వేతనాలు ఇవ్వాలని యాజమాన్యం సర్క్యులర్ ఇచ్చిన ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు.ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి నెల వేతనాలు వచ్చిన పెరిగిన ధరలకు వచ్చే జీతం ఏ మూలకు సరిపోవడం లేదు. అలాంటిది నెలలు నెలలు రాకపోతే ఏలా ఆ కార్మికుడు, ఆ కార్మికుడి కుటుంబం ఏలా బతుకుతుందో అధికారులు ఆలోచించాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్ లో ఉన్న 2 నెలల వేతనాలను ఇప్పించాలి. లేకుంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్లు పాల్గొనడం జరిగింది.

## ఉపాధి హామీ పనిదినాలు
# పేరగడంపై కేంద్రం విస్మయం

**న్యూఢిల్లీ** తెలంగాణలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో మునుపెన్నడూ లేనిరీతిలో ఉపాధిహామీ పనిదినాలు పెరగడంపై కేంద్ర ప్రభుత్వం విస్మయం వ్యక్తం చేసింది.ఇందుకు గల కారణాలు తెలుపుతూ సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. త్వరలో కేంద్ర బృందాలను తనిఖీకి పంపించాలని నిర్ణయించింది. ఏప్రిల్లో ఉపాధిహామీ పనులు రాష్ట్రంలో ప్రారంభమయ్యాయి. ఆ నెలతో పాటు మే, జూన్లలోనూ భారీగా పనిదినాలు నమోదయ్యాయి. ఏప్రిల్లో 19,89,740 మంది కూలీలకు 4,27,09,616 పనిదినాలు; మేలో 22,08,256 మందికి 4,29,91,467; జూన్లో ఈ నెల 20 వరకు, 10,86,155 మందికి 85,60,952 పనిదినాలు కల్పించినట్లు నమోదైంది. ఉపాధిహామీ కూలీలు, పనిదినాలు రోజువారీగా నమోదవుతాయి. వాటి ఆధారంగా కేంద్రం చెల్లింపులు చేస్తుంది. ఈ మేరకు ఈ నెల 20 వరకు నమోదైన పనిదినాల సంఖ్య పెరుగుదల అసాధారణంగా ఉన్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ వర్గాలు భావిస్తున్నాయి. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా తెలంగాణలో గణాంకాల నమోదు, ఎక్కువ మొత్తంలో కూలీలకు చెల్లింపులపై కేంద్రం ఆరా తీసింది.

2004 నుంచి ఇంతవరకు జరిగిన పనులను పరిశీలించింది. గత ఏడాది కంటే, జిల్లాల వారీగా, వరంగల్లో 232 శాతం, ములుగులో 231, కామారెడ్డిలో 229, ఖమ్మంలో 218, కరీంనగర్లో 217, సిద్దిపేటలో 200, పెద్దపల్లిలో 191, జోగులాంబ గద్వాలలో 187, రాజన్న సిరిసిల్లలో 181, మంచిర్యాలలో 180, హనుమకొండలో 178, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్లలో 169, జగిత్యాలలో 168, భద్రాద్రి కొత్తగూడెంలో 156, జనగామలో 155, మహబూబాబాద్, నిజామాబాద్లలో 151 శాతం చొప్పున పనిదినాలు పెరిగినట్లు నమోదైంది. ఈ నేపథ్యంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శికి తాజాగా లేఖ రాసింది. కేంద్రం ఉపాధిహామీ కూలీల వేతనాలను పెంచిన నేపథ్యంలో తెలంగాణలో మునుపెన్నడూ లేనిరీతిలో పనిదినాలు నమోదయ్యాయని, గతంతో పోలిస్తే 18 జిల్లాల్లో పెరుగుదల శాతం ఎక్కువగా ఉందని పేర్కొంది.

ఈ జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తున్నామని, ఇలా పనిదినాలు పెరగడానికి నిర్దిష్ట కారణాలను వెల్లడిస్తూ సమగ్ర నివేదికను కేంద్రానికి అత్యవసరంగా పంపించాలని ఎన్ఆర్ ఈజీఎస్ ఉప కార్యదర్శి ఆశీశ్ గుప్తా లేఖ రాశారు. దీంతోపాటు గత నెల 24న ఉపాధిహామీ పనుల తీరుపై తాము జారీచేసిన ఉత్తర్వులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని సూచించారు. ఈ మొత్తం అంశాలకు సంబంధించి నివేదిక అందిన తర్వాత కేంద్ర బృందాల ద్వారా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందింది.

**కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం లేఖలు..** కేంద్రం లేఖపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. ఆ 18 జిల్లాల కలెక్టర్లకు లేఖలు రాసింది. ఆయా జిల్లాల్లో పనిదినాలు పెరగడానికి నిర్దిష్ట కారణాలు తెలియజేయాలని సూచించింది. కేంద్ర బృందాలు వచ్చేనెల మొదటి వారంలో తనిఖీలకు వస్తున్నందున సంబంధిత రికార్డులను భద్రపరుచుకోవాలని ఆదేశించింది. ఆయా పనులకు సంబంధించి గ్రామసభల తీర్మానం, పనుల నిర్వహణకు నిరభ్యంతర పత్రం, పనులకు బోర్డులు, అంచనా వ్యయాలు, ఎంతమందికి పని కల్పించింది. పనిదినాలెన్ని. తదితర వివరాలతో పాటు పని ప్రారంభించడానికి ముందు, ముగిసిన తర్వాత తీసిన ఫొటోలను పంపించాలని ఆదేశించింది..

## భారత క్రికెట్ చరిత్రలో
# మరుపురాని జ్ఞాపకం

**-1983లో క్రికెట్ వరల్డ్ కప్ గెలిచిన భారత్**
**- తొలి ప్రపంచకప్ సాధించి నేటికి 41 ఏళ్లు**

జూన్ 25, 1983.. భారత క్రికెట్ చరిత్రలో ఈ తేదీ ఒక సంచలనం. భారత క్రికెట్ అభిమానులకు ఒక మరుపురాని జ్ఞాపకం. సరిగ్గా ఇదే తేదీన 41 ఏళ్ల కిందట కపిల్ దేవ్ సారథ్యంలోని భారత క్రికెట్ జట్టు లార్డ్స్ మైదానంలో ఒక అద్భుతాన్ని ఆవిష్కరించింది. అభేద్యమైన వెస్టిండీస్ జట్టును ఫైనల్లో మట్టికరిపించి.. ప్రపంచకప్ను ఒడిసిపట్టింది. మొట్టమొదటి విశ్వ క్రికెట్ కిరీటాన్ని స్వదేశానికి సగర్వంగా తీసుకొచ్చింది. 40 వసంతాల కిందటి ఈ అద్భుత విజయమే.. భారత క్రికెట్ను సమూలంగా మార్చివేసిందని చెప్పవచ్చు. ఈ ప్రపంచకప్ విజయం ప్రపంచ క్రికెట్లో భారతదేశ ఉనికిని బలంగా చాటింది. భారత క్రికెట్ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన ఘట్టమిది. ఎలాంటి అంచనాలు లేకుండానే ఇంగ్లండ్ గడ్డపై అడుగుపెట్టిన కపిల్ సేన అద్భుతమైన ఆటతీరుతో 17 రోజుల్లో చరిత్రను తిరగరాసి జగజ్జేతగా నిలిచింది. ఆ విజయంతోనే దేశంలో క్రికెట్ దశ మారి యువతను క్రికెట్ బ్యాట్ వైపు మళ్లేలా చేసింది. 1975లో జరిగిన తొలి ప్రపంచకప్లో భారత్ 3 మ్యాచ్లలో ఒకటే, అదీ ఎవరూ పట్టించుకోని ఈస్ట్ ఆఫ్రికాపై గెలిచింది. ఆ తరువాత 1979లో జరిగిన రెండో ప్రపంచకప్లో ఆ విజయం కూడా దక్కకుండా ఇంటి బాట పట్టింది. వరల్డ్కప్లు మినహాయించి అప్పటి వరకు కేవలం 10 వన్డే సిరీస్లే ఆడిన భారత్ సొంతగడ్డపై 2 మాత్రమే గెలిచి, మిగతా 8 ఓడింది. ఇలాంటి నేపథ్యంతో బరిలోకి దిగిన 1983 ప్రపంచకప్లో అడుగుపెట్టింది. కపిల్దేవ్ బృందంపై ఎలాంటి అంచనాలు లేవు. అయితే అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తారనే సామెతనే నిజం చేస్తూ, అందరి లెక్కలను తలకిందులు చేస్తూ తుదిపోరుకు భారత్ అర్హత సాధించింది. అప్పటికే రెండుసార్లు ప్రపంచకప్ నెగ్గి జోరుమీదున్న వెస్టిండీస్తో భారత జట్టు తొలి మ్యాచ్ ఆడాల్సి వచ్చింది. మైదానంలో దిగాక కపిల్ డెవిల్స్ విశ్వరూపం ప్రదర్శించింది. అప్పటి వరకు తూర్పుఆఫ్రికా వంటి చిన్న జట్టుపై తప్ప ప్రపంచకప్లో ఒక్క మ్యాచ్ కూడా నెగ్గని భారత్.. వెస్టిండీస్పై ఘనవిజయం సాధించడం మన జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది.అదే ఊపులో రెండో మ్యాచ్లో జింబాబ్వేను ఓడించిన కపిల్ సేన తర్వాతి రెండు మ్యాచ్ల్లో ఆస్ట్రేలియా, వెస్టిండీస్ చేతిలో ఘోర పరాజయం పాలైంది. అయినా వెరవక ఆ తరువాత జింబాబ్వేపై అద్భుత విజయం సాధించింది. 17 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన జట్టును కపిల్ దేవ్ 138 బంతుల్లో 175 నాటౌట్; 16 ఫోర్లు, 6 సిక్సర్లు కొట్టి ఒంటి చేత్తో ఒడ్డున పడేశాడు. ఆ గెలుపుతో స్ఫూర్తి పొందిన భారత్.. చివరి లీగ్ మ్యాచ్లో ఆస్ట్రేలియాను చిత్తుచేసి సెమీఫైనల్లో అడుగుపెట్టింది.

సెమీస్లో ఇంగ్లండ్ను ఓడించి తొలిసారి వరల్డ్ కప్ లో ఫైనల్ కు చేరింది టీమ్ఇండియా. జూన్ 25న జరిగిన ఫైనల్లో అద్భుతాన్ని ఆవిష్కరించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్కు దిగిన కపిల్ సేన ప్రత్యర్థి ముందు స్వల్ప లక్ష్యాన్నే ఉంచినా స్ఫూర్తిదాయక బౌలింగ్కు తోడు కపిల్ ఫీల్డింగ్ విన్యాసాలతో విశ్వవిజేతగా నిలిచింది. విండీస్ దిగ్గజం వివియన్ రిచర్డ్స్ ఇచ్చిన క్యాచ్ను దాదాపు 20 అడుగుల దూరం వెనక్కి పరిగెడుతూ కపిల్ దేవ్ అందుకోవడంతో స్టేడియం మారుమోగిపోయింది. ముందుగా బ్యాటింగ్ చేసి 183 పరుగులకే కుప్పకూలడంతో ఇక ఆశలు లేకపోయాయి. కానీ కపిల్ డెవిల్స్ మాత్రం తమపై నమ్మకం కోల్పోలేదు. తమ సర్వశక్తులూ ఒడ్డి వెస్టిండీస్ జట్టును 140 పరుగులకే ఆలౌట్ చేసింది. 43 పరుగుల తేడాతో మ్యాచ్ గెలిచి విశ్వవిజేతగా నిలిచిన క్షణాన లార్డ్స్ మైదానం భారత అభిమానుల హోరుతో ఊగిపోయింది.

## నేడు భారత మాజీ ప్రధాని
# వీపీ సింగ్ జయంతి

విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ భారతీయ రాజకీయ నాయకుడు, భారతదేశ ఏడవ ప్రధానమంత్రిగా 1989 నుండి 1990 వరకు పనిచేసాడు. మండల్ కమిషన్ నివేదిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలలో వెనుకబడిన కులాలకు 27% రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించిన ప్రధాని. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ 1931 జూన్ 25 న మండా ఎస్టేట్ ను పరిపాలించిన రాజపుత్ర జమీందారీ కుటుంబంలో జన్మించాడు. అతను డెహ్రాడూన్ లోని కలనల్ బ్రౌన్ కేంబ్రిడ్జ్ స్కూలులో విద్యాభ్యాసం చేసాడు. అలహాబాద్, పూణె విశ్వవిద్యాలయాలలో చదివాడు. 1969లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున సభ్యుడయ్యాడు. అతను 1971 లో లోక్సభకు ఎన్నికయ్యాడు. 1974లో ప్రధానమంత్రి ఇందిరా గాంధీ మంత్రి వర్గంలో వాణిజ్య శాఖ ఉపమంత్రిగా ఎన్నుకోబడ్డాడు. 1976 నుండి 1977 వరకు వాణిజ్య శాఖామంత్రిగా తన సేవలనందించాడు. 1980లో జనతా పార్టీ తరువాత ఇందిరా గాంధీ మరల ఎన్నుకోబడినప్పుడు, ఇందిరా గాంధీ అతనిని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా నియమించింది. ముఖ్యమంత్రిగా (1980?82) అతను ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని నైఋతి ప్రాంత జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా తీవ్రమైన సమస్య అయిన బందిపోటు దొంగతనాలను తగ్గించే కార్యక్రమాలు చేసాడు. సమస్యను అదుపుచేసే క్రమంలో వ్యక్తిగత వైఫల్యం పొందినందుకు గాను రాజీనామా చేసినపుడు, అతను జాతీయ స్థాయిలో మంచి పేరు పొందాడు. 1983 లో ఈ ప్రాంతంలో అత్యంత భయానకమైన బందిపోటు దొంగలు లొంగిపోవటాన్ని అతను వ్యక్తిగతంగా పర్యవేక్షించినపుడు కూడా జాతీయ ప్రచారాన్ని పొందాడు. కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి వచ్చిన తరువాత సింగ్ అరుణ్ నెహ్రూ, అరిఫ్ మొహమ్మద్ ఖాన్ లతో కలసి జనమోర్చా పేరుతో ప్రతిపక్ష పార్టీని ప్రారంభించాడు. అతను అలహాబాద్ లోక్సభకు జరిగిన ఉపన్నికలలో సునీల్ శాస్త్రిని ఓడించి తిరిగి ఎన్నుకయ్యాడు. 1988 అక్టోబరు 11 న జనతాపార్టీ సంకీర్ణం నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ జన్మదినం సందర్భంగా రాజీవ్ గాంధీని వ్యతిరేకించే పార్టీలైన జనమోర్చా, జనతాపార్టీ, లోక్దళ్, కాంగ్రెస్ (ఎస్) పార్టీలను కలిపి జనతాదళ్ పార్టీని స్థాపించాడు. జనతాదళ్ పార్టీకి అధ్యక్షుడైనాడు. ద్రవిడ మున్నేట్ర ఖగజం, తెలుగుదేశం పార్టీ, అసోం గణపరిషత్ వంటి ప్రాంతీయ పార్టీలతో కలసి జనతాదళ్ పార్టీ నేషనల్ ఫ్రంట్ పేరుతో సంకీర్ణ దళం ఏర్పడినది. దీనికి వి.పి.సింగ్ కన్వీనరుగా, ఎన్.టి.రామారావు అధ్యక్షునిగా, పర్వతనేని ఉపేంద్ర జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. 1989 సార్వత్రిక ఎన్నికలలో నేషనల్ ఫ్రంటు కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలైన భారతీయ జనతా పార్టీ, వామపక్ష పార్టీల (రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీలను)తో కలసి సీట్ల సర్దుబాటు చేసుకొని పోటీ చేసింది. నేషనల్ ఫ్రంటు వారి మిత్ర పక్షాలతో కలసి కనీస మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నిశ్చయించింది. అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీల నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్టు), కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా వంటి వామపక్షాలు ప్రభుత్వం బయటి నుండి మద్దతు ఇవ్వడంతో ప్రభుత్వం ఏర్పడింది.పార్లెమెంటు సెంట్రల్ హాల్ లో 1989 డిసెంబరు 1 జరిగిన సమవేశంలో సింగ్ ప్రధానమంత్రి అభ్యర్థిగా దేవీలాల్ ను ప్రతిపాదించాడు. రాజీవ్ గాంధీకి వ్యతిరేకంగా స్వచ్ఛమైన ప్రత్యామ్నాయంగా సింగ్ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉండాలని కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలు భావించినప్పటికీ అతను దేవీలాల్ ను ప్రతిపాదించాడు. చౌధురి దేవీలాల్ హర్యానా లోని జాట్ వర్గానికి చెందిన నాయకుడు. అతను ప్రధానమంత్రి అభ్యర్థిత్వాన్ని త్రోసిపుచ్చాడు. కానీ ప్రభుత్వానికి "ఎల్డర్ అంకుల్" గా ఉండటానికి మొగ్గు చూపాడు. అపుడు వి.పి.సింగ్ ప్రధానమంత్రి అయ్యాడు. వి.పి.సింగ్ 1989 డిసెంబరు 2 న భారత దేశ 7వ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టాడు. వి.పి. సింగ్ 1989 డిసెంబరు 2 నుండి 1990 నవంబరు 10 వరకు ఒక సంవత్సరం లోపే ప్రధానమంత్రిగా పనిచేసాడు. ఇంతలో, భారతీయ జనతా పార్టీ తన అజెండా ముందుకు తెచ్చింది. వాస్తవానికి బాబ్రీ మసీదు ఉన్న స్థానం శ్రీరామజన్మస్థానం అంటూ 1982లోనే విశ్వహిందూ పరిషత్ రామజన్మభూమి ఉద్యమాన్ని చేపట్టింది. 1989లో జరిగిన భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో దీనిపై ఒక తీర్మానం చేసి ఆమోదించారు. 1989లో ఈ ఉద్యమం మరింత ఊపందుకుంది. 1990లో ఉత్తరాది రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు లాల్ కృష్ణ అద్వానీ ప్రమోద్ మహాజన్ తో కలసి రథయాత్ర చేయాలని నిర్ణయించాడు. 10,000 కిలోమీటర్ల రథయాత్ర చేసి అక్టోబర్ 30న అయోధ్య చేరుకోవాలని ప్రణాళిక వేసుకున్న రథయాత్ర అయోధ్యకు చేరక ముందే సమస్తిపూర్ వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు అధ్వానీ అరెస్టుకు సింగ్ ఆదేశించాడు. అధ్వానీ రథయాత్ర ఆగిపోయింది. కరసేవను అధ్వానీ వాయిదా వేసుకున్నాడు. దీని ఫలితంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించడంతో లోక్సభలో సింగ్ అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొన్నాడు. అతను ఉన్నతమైన నైతిక విలువలతో దేశ లౌకికవాదంకోసం నిలబడ్డాననీ, తన బలంతో బాబ్రీ మసీదును కాపాడగలిగానని, ఇది ప్రాథమిక సూత్రాలను సమర్థిస్తుందని తెలిపాడు. అతను 142?346 ఓట్లతో అవిశ్వాసంలో ఓడిపోయే ముందు "మీరు ఎటువండి భారతదేశాన్ని కోరుకుటున్నారు?" అని విపక్షాలను పార్లమెంటులో ప్రశ్నించాడు. నేషనల్ ఫ్రంటులోని కొన్ని పార్టీలు, వామపక్షాలు మాత్రమే అతనిని సమర్థించాయి. సింగ్ 1990 నవంబరు 7 న తన పదవికి రాజీనామా చేసాడు. వి.పి.సింగ్ ఎముకల మజ్జ క్యాన్సర్, మూత్రపిండాల వైఫల్యంతో బాధపడి 2008 నవంబరు 27 న న్యూఢిల్లీ లోని అపోలో ఆసుపత్రిలో మరణించాడు. 2008 నవంబరు 29 న అలహాబాదు లోని గంగా నదీ తీరంలో దహనం చేసారు.అతని కుమారుడు అజేయ సింగ్ అంత్యక్రియలను నిర్వహించాడు.

# ప్రజారోగ్యమే ప్రథమ లక్ష్యం..

**- మంత్రి నారాయణ..**
**- విజయవాడలో పర్యటించిన మంత్రి నారాయణ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్**
**- విజయవాడలో ఆకస్మికంగా పలు ప్రాంతాల్లో పర్యటించి.. నీటి నాణ్యత పరిశీలన..**
**- వర్షాకాలంలో డయేరియా, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు..**

ప్రజారోగ్యంపై మున్సిపల్ శాఖ ప్రధాన దృష్టి పెట్టింది. వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో ముందు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తమైంది. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ విజయవాడ కార్పొరేషన్ పరిధిలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ గారితో కలిసి పలు కాలనీల్లో పర్యటించారు. మంచినీటి సరఫరా, నీటి నాణ్యతపై ప్రజలను నేరుగా కలుసుకొని ఇబ్బందులు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ..వర్షాకాలంలో డయేరియా వచ్చే అవకాశమున్నందున... ముఖ్యమంత్రి గారు సమీక్ష చేసి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. అందులో భాగంగా విజయవాడ కార్పొరేషన్ పరిధిలో పర్యటించినట్టు తెలిపారు. మంచినీటి సరఫరా నాణ్యతను పరిశీలించామని.. పలు ప్రాంతాల్లో సుమారు 600 శాంపిల్స్ సేకరించి పరీక్షించినట్టు తెలిపారు. నీటి నాణ్యతలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. నిబంధనల ప్రకారమే మంచినీటి నాణ్యత ఉందన్నారు.

విజయవాడ కార్పొరేషన్ పరిధిలో సుమారు 12 లక్షల మందికి.. 187 ఎంఎల్ డి నీటి సరఫరా జరుగుతోందన్నారు. వర్షాకాలంలో డ్రైయిన్ల వద్ద మురుగునీరు పొంగి మంచినీటిలో కలిసే ప్రమాదం ఉంటుందన్నారు. అందుకే అధికారులకు సిల్ట్ డ్రైవ్ చేపట్టాలని సూచించామన్నారు. తాగునీటి పైప్ లైన్లు, ఓపెన్ డ్రైనేజ్ పైప్ లైన్స్ పక్క పక్కనే ఉండటం వల్ల ఇబ్బందులు వచ్చే ప్రమాదముందని.. ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. విజయవాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు వంద శాతం పూర్తైతే ఇటువంటి ఇబ్బందులు రావన్నారు. త్వరలోనే నిధులు కేటాయించి.. పనులు పూర్తి చేసేలా చూస్తామన్నారు.6 మున్సిపాలిటీల్లో ఈ సమస్యను పరిష్కరించేందుకు పనులు చేపడుతున్నామన్నారు.

# బాధ్యతలను స్వీకరించిన మంత్రి కొల్లు

**అమరావతి:** రాష్ట్ర గనులుజియాలజీ మరియు అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సోమవారం నాడు బాధత్యలు స్వీకరించారు.

కార్యాలయానికి వచ్చిన మంత్రి దంపతులలకు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు, మత్స్యకారులు, తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు స్వాగతం పలికారు.వేద పండితులు - పూర్ణ కుంభంతో మంత్రి కొల్లు రవీంద్ర దంపతులను స్వాగతించారు. - సచివాలయంలోని 3వ బ్లాక్, మొదటి అంతస్తులోని 207 రూమ్ నంబర్ లో అయన ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.

## అన్ని రంగాల్లో

# తొగటవీర క్షత్రియులు రాణించాలి

### - ప్రోత్సాహక పురస్కారాల ప్రదానోత్సవంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**బద్వేలు** తొగటవీర క్షత్రియులు అన్ని రంగాల్లో రాణించాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడపనగర శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లాలో తొగటవీర క్షత్రియుల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన వారికి కడప ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ,బహుమతులతో పాటు45మందికి నగదు పురస్కారాలు, మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కదిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ వెనుకబడిన రంగంలో ఉన్న తొగటవీర క్షత్రియ విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం అభినందనీయమని చెప్పారు. నమ్మకం మనిషిని నడిపిస్తుందని ,ఇలాంటికార్యక్రమలు బతుకు గురించి ఆశ కల్పిస్తాయన్నారు .కడపలో కళ్యాణ మండపం, చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయాల నిర్మాణానికి పూర్తి సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి దృష్టికి విషయాన్ని తీసుకువెళ్తానని తెలిపారు. జీవితం ఒక పోరాటం అని, సంకల్పం ఉంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు. విద్యార్థులు వినూత్నంగా ఆలోచించి అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. పిరికితనం వీడాలని చెప్పారు. సమస్యలను అధిగమిస్తూ పెద్దగా ఆలోచించాలని పేర్కొన్నారు. పేద కుటుంబంలో ఉన్న కులానికి ఏదో చేయాలని ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు అన్నిచోట్ల చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ గురించి తెలియజేయాలన్నారు. మన కులంలో కార్లు ,బంగళాలు , పిక్స్ డిపాజిట్స్ కలిగినటువంటి స్థితిమంతులు చాలా అరుదుగా కనిపిస్తారని, అవేమీ లేవని నిరుత్సాహపడకుండా విద్య తోనే ఉన్నత శిఖరాలు చేరుకుంటే అవన్నీ వాటంతట అవే వస్తాయన్నారు. ఆదిశగా క్రమశిక్షణ ,అంకితభావం, పట్టుదలతో విద్యనభ్యసించి సమాజానికి ,తల్లిదండ్రులకు సంఘానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోడెం వీరాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడిన తర్వాత తల్లిదండ్రులను చూసుకోవడం బాధ్యతగా గుర్తెరగాలన్నారు. 12 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. నగర అధ్యక్షులు కళ్యా సుధాకర్ మాట్లాడుతూ విద్య ఉన్నత శిఖరాలకు బాటలు వేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ ను సంఘం నాయకులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి కృష్ణమూర్తి , రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు సోమశేఖర్,జిల్లాఅధ్యక్షులు బండారు సూర్యనారాయణ , నగర శాఖ గౌరవ అధ్యక్షులు గోవిందు నాగరాజు, సంగినాథం ఆంజనేయులు, డాక్టర్ బండారు శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడిశెట్టి జనార్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీపల్లా మురళీ కృష్ణయ్య, కోశాధికారి టేకూరిసుదర్శన్ ఉపాధ్యక్షుడు చౌడం సూరిబాబు, రాయవరం శివ, మోహన్, వేల్పుల ఉత్తన్న, వెంకట లక్ష్మమ్మ, శిబ్యాల రాజేశ్వరి, పల్లా జాలపతి, సి ఆర్ ఐ సునీల్ జయంత్, ఉమ్మడిశెట్టి జనార్ధన్,సుంకర రామచంద్రుడు, పల్లా బాల చౌడన్న, బొలిశెట్టి వెంకటస్వామి,సిఆర్ఐ సునీల్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా కేజీబీవీగురుకుల, పాఠశాలలో సీట్లు పెంచాలి

### - అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి సీట్లు కేటాయించాలి

### - ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**కౌతాళం** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటి పులుపు మేరకు కౌతలం మండలం ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఐ.మంజునాథ్ మండల కార్యదర్శి గురుబసవరాజు మాట్లాడుతూ వెనకబడిన ప్రాంతాల విద్యార్థుల విద్యను అందించాలని ప్రతిష్టాత్మకంగా హాస్టల్ సౌకర్యంతో ఏర్పాటు చేసిన కేజీవీబీ గురుకుల పాఠశాలలో సీట్లు రాకపోవడంతో విద్యార్థులు వలస బాట పడుతున్నార కావునా జిల్లా వ్యాప్తంగా కే జీ బీ వీ,గురుకుల, పాఠశాలలో నందు వేళల్లో విద్యార్థులు అప్లై చేసుకున్నారు కాని వారిలో కొంత మంది విద్యార్థులకు సీట్లు వచ్చాయి మిగతా విద్యార్థులు సీటు రాక పోవడంతో విద్యను మధ్యలోనే వదిలేసే పరిస్థితి ఏర్పడింది అన్నాను అక్షరాస్యతలో వెనుకబడిన కోసిగి మండలం కరువు కాటకాలతో అల్లాడిపోతుంది మరోపక్క విద్యార్థులు సైతం తల్లిదండ్రులు వలసలు వెంటబెట్టుకుని తీసుకెళ్తున్నారు మరి కొంతమంది తల్లిదండ్రులు అనేకమంది విద్యార్థులు కేజీవీబీ పాఠశాలలో అప్లై చేయించారు కేవలం 40 సీట్లకే పరిమితం కావడంతో అప్లై చేసిన కూడా సీట్ రాలేదని విద్యార్థులను తల్లిదండ్రులు ఇంటి దగ్గర వదిలి వెళ్ళలేక వలసలు తీసుకెళు న్నారని వారన్నారు కావునా, కేజీబీవీ గురుకుల, పాఠశాలలో అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి సీట్లు కేటాయించి విద్యార్థుల చదువులకు దోహదపడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షులు సాయివర్మ.మహేష్ ఏఐఎస్అఫ్ మండల నాయకులు బి.గంగారం ఎం.ఖాదర్ బాషా అంజి. వెంకటేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి భూమిని

# కబ్జాదారుల నుండి రక్షించండి

### - అక్రమ కట్టడాలను కూల్చివేసిన ప్రజలు

### - సంబంధిత అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలి

మంథని మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి రహదారిని ఆనుకొని ఉన్న పోచమ్మ దేవాలయా భూములను భూ కబ్జాదారుల నుండి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు. పోచమ్మ గుడి మాన్యానికి సంబంధించిన బొక్కల వాగును ఆనుకుని ఉన్న భూమిని కొంతమంది రాజకీయ అండదండలతో కబ్జా చేసే ప్రయత్నం చేశారు. దీంతో బోయిన్ పేట కు చెందిన తెలుగు గూడెం, గొల్లగూడెం,దుబ్బగూడెం, గంగాపురి గ్రామాలకు చెందిన వివిధ కులాలకు చెందిన ప్రజలు స్పందించి పోచమ్మ దేవాలయానికి సంబంధించిన భూమిలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను సోమవారం కూల్చివేశారు.

ఈ సందర్భంగా మంథని మత్స్య సహకార సంఘం మంథని అధ్యక్షులు పోతరవేని క్రాంతి కుమార్ మాట్లాడుతూ తరతరాలు గా బోయిన్ పేటలోని తెనుగు గూడెం, గొల్లగూడెం, దుబ్బ గూడెం, గంగాపురి మరియు మంథని ప్రజలు ఈ పోచమ్మ దేవాలయంలోని పోచమ్మ తల్లిని ఆరాధ్య దైవంగా భావిస్తూ ఉంటారని, ఎటువంటి శుభకార్యాన్ని అయినా మొట్ట మొదలుగా పోచమ్మ కొలుపుతో మొదలుపెట్టి ప్రతి యేట వనభోజనాలు ఏర్పాటు చేసుకొని అతి పవిత్రంగా చూసుకునే ఇటువంటి స్థలాన్ని కొంతమంది కబ్జా చేయడం చాలా దారుణం అన్నారు. మంథని లో ఇటువంటి ప్రయత్నాలు చెల్లనేరవని బోయినపేట కు సంబంధించిన కుల పెద్దలు వెంటనే ఆ కార్యక్రమం పైన తీవ్ర స్థాయిలో మండి పడి ఈ భూ కబ్జాను ఆపడం జరిగిందన్నారు

. ఇకమీదట ఎవరైనా గుడి జోలికి వచ్చిన గుడి స్థలాల జోలికి వచ్చిన సహించేది లేదని అన్నారు.ఎంతటి వారినైనా పోచమ్మ బలి తీసుకుంటుందని ఇకమీదట ఇలాంటివి జరగకుండా ఉండాలంటే ప్రభుత్వం చొరవ తీసుకొని ఆ గుడి మాన్యానికి ప్రహరీ గోడ నిర్మించాలన్నారు. వనభోజనాలకు నిర్వహించుకునేందుకు తగిన సౌకర్యాలను కల్పించాలని, చెట్లను పెంచడం నీటి వసతి ఏర్పాటు చేసి పోచమ్మ గుడి అభివృద్ధి చేసే విధంగా ప్రణాళిక రచించాలని సంబంధిత అధికారులను కోరారు. వెంటనే దేవాలయ పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో అన్ని కులాల పెద్దలు పోతరవేని లక్ష్మిరాజం(అర్జున్), సబ్బని సమ్మయ్య,పోలు కనకరాజు,గుండా రాజు,కుంట బద్రి,మబ్బు నాగరాజు,పర్శవేన ఓదెలు, ఆర్కె రాజు,పర్శవేన మోహన్,బంగారు మధునయ్య,మోసం కొమురయ్య,అంబటి కొమురయ్య,మోసం నర్సయ్య,అంబటి సత్తన్న,అంబటి నర్సింగ్,బత్తుల సత్యనారాయణ,బూర్ల శ్రీనివాస్,నల్లి శంకర్,నల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరా

# మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ వివరణ

**విశాఖ :** పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ ఆత్మహత్యాయత్నం చేసాడని వచ్చిన వార్తలపై అయన స్పందించారు. గ్యాస్ట్రిక్ సమస్య తో మెడికవర్ హాస్పిటల్ లో అడ్మిట్ అయినట్లు వివరణ ఇచ్చారు. కావాలనే మా పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నా. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారం ఎవరు నమ్మవద్దని అయన అన్నారు.

# విద్య వెనుక వ్యాపారాలను అరికట్టండి

**బ్రాహ్మణకొట్కూర్** రాష్ట్రం లో చాలా ప్రైవేట్ పాఠశాలల్లో విద్యను అడ్డుగా పెట్టుకుని పలు వ్యాపారాలు చేస్తూ, విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని పీలుస్తున్న ప్రైవేటు విద్యాశాలలో మొదలుకొని డిగ్రీల వరకు అనేక పాఠశాలలో కళాశాలాల్లో బూట్లు, సాక్సులు , వ్యాపారంతో పాఠ్యపుస్తకాలు వ్యాపారం, నోట్బుక్స్ వ్యాపారం నిరాటకంగా, ఎత్తేచగా పాఠశాలల్లో కళాశాలాల్లో నందే వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. అలాగే బిల్డింగులు నిర్మించుకున్నందువలన డొనేషన్లు విపరీతంగా వసూలు చేస్తున్నారు. కొత్తగా ఎన్నికైన ప్రభుత్వము వీటిని నివారించడానికి కళాశాలల్లో నందు విద్య మాత్రమే బోధించేటట్లు ఎలాంటి వ్యాపారాలు లేకుండా కట్టడి చేసి పిల్లలకు న్యాయమైన విద్యను నేర్పించి వారి భవిష్యత్తులను బాధ్యత ప్రభుత్వం పైన కలదు. నేటి చదువుల కోసం లక్షలు వేచించి తర్వాత పెళ్లీడు వచ్చినప్పుడు పిల్లల తల్లిదండ్రులు ఇంటికి రాబోయే కోడళ్ల ద్వారా గుంజుతున్నారు. మా అబ్బాయి ఇంత అంత చదివాడని ఎదుటి ఆడపిల్లల మీద దుష్ప్రభావం పడుచున్నది. కట్నాలు చెల్లించలేని ఆడపిల్లల జీవితాలు సాగుతున్నది. కావున పాఠశాలలలో కళాశాలలో వ్యాపార పునాదులను దీని ప్రభావము ప్రతి ఒక్కరికి విద్యా అలాగే ఆడపిల్లల భవిష్యత్తు కూడా బాగుపడతాయని ప్రజలు కోరుకుంటున్నారు. నంద్యాల జిల్లా, నందికొట్కూరు మండలం, పరిధిలో బ్రాహ్మణకొట్కూర్ గ్రామంలో విస్డం ప్రైవేట్ పాఠశాలలాల్లో ఇష్టానుసారంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నారు. వారి పేరుతో పుస్తకాలు ముద్రించి స్కూల్ యూనిఫామ్, టై,బిల్టు,నోటు పుస్తకాలు అమ్ముతున్నారు. అలాగే పాఠశాలలో సరైన మరుగుదొడ్లు,శానిటేషన్, ఆటస్థలం, పార్కింగ్, తదితర ప్రమాణాలు లేనప్పటికీ సంబంధిత అధికారులు మిన్నకుండా పోవడం సరికాదు. విద్యాశాఖ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.

## వైభవంగా శ్రీ ప్రసన్న

# వేంకటేశ్వరస్వామి రథోత్సవం

**తిరుపతి** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం శ్రీనివాసుడు రథాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 9 గంటలకు స్వామివారు రథారోహణం చేశారు. ఉదయం 9.25 నుండి 11 గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ ఆలయ మాడ వీధుల్లో కోలాహలంగా రథోత్సవం జరిగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. అనంతరం ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు.ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్ళతో అభిషేకం చేశారు. సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు ఊంజల్‌సేవ ఘనంగా నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు అశ్వ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఈఈ నరసింహమూర్తి, ఏఈవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, కంకణ బట్టర్ సూర్య కుమార్ ఆచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.

**జూన్ 25న చక్రస్నానం :** శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన మంగళవారం ఉదయం చక్రస్నానం వైభవంగా జరుగనుంది. ఇందులో భాగంగా ఉదయం 9.15 నుండి 10.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారికి, చక్రత్తాళ్వార్‌వారికి వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. ఉదయం 10.30 నుండి 10.45 గంటల వరకు ఆలయం ఎదురుగా గల పుష్కరిణిలో శాస్త్రోక్తంగా చక్రస్నానం జరుగనుంది.

## కేజీబీవీలలో సీట్లు పెంచి బాలికల

# విద్యను ప్రోత్సహించండి

**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు పట్టణంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ లలో హాస్టల్ సీట్లు పెంచి బాలికల విద్యను ప్రోత్సహించాలని ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడుకార్యదర్శి సమీర్, అబ్దుల్ ఖాదర్ డిమాండ్ చేశారు ఎమ్మిగనూరు స్థానిక తాహశీల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తాహశీల్దార్ శ్రీదేవి కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పట్టణఅధ్యక్షుడు కార్యదర్శి సమీర్, అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా కరువు జిల్లా గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఇక్కడి ప్రాంత ప్రజలు నిత్యం బాలికలను హాస్టళ్ళలో వదిలి వలసలకు పోతున్నారు. అయితే హాస్టళ్లలో అమ్మాయిలకు సీట్లు లేకపోవడంతో వారిని వలసలకు తీసుకెళ్లిపోతున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి సీట్లు పెంచాలని కోరుతున్నా అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదు.అమ్మాయిల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరికి కేజీబీవీ లలో ప్రవేశం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తున్నాం. అలాగే సీట్లు పెంచకపోతే అమ్మాయిల తల్లితండ్రులను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన చెప్పడతామని హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, సురేష్, రవి, బాషా తదితరులు పాల్గొన్నారు.

## చెంచు మహిళ ఈశ్వరమ్మ

# ఘటనలో కొత్త కోణం?



**నాగర్ కర్నూల్ :** చెంచు మహిళ ఈశ్వరమ్మ ఘటనలో కొత్త కోణం? వేలుగులోకి వచ్చింది. భూమి అమ్మడం లేదని 20 రోజుల క్రితం ఈశ్వరమ్మ మామ నాగన్నను హత్య చేసిన విషయం ఇవాళ వెలుగు చూసింది . చెంచుల భూముల పై కొంత మంది గ్రామస్థులు కన్నేశారు. ఈ నెల 3న ఈశ్వరమ్మ చిన్నమామ కాట్రాజు నాగన్న (56)కు చెందిన 2.5 ఎకరాల భూమిని బండి వెంకటేష్ ఎకరా రూ. 20 లక్షలు పలుకుతుండగా రూ. 4.5 లక్షల చొప్పున ఇవ్వాలని ఒత్తిడి చేశాడు. అందుకు నాగన్న ఒప్పుకోకపోవడంతో గ్రామ శివారులో అతడిని హత్య చేశారు. శవ పరీక్ష నిర్వహించకుండానే అంత్యక్రియలు చేశారు. భూతగాదా నేపథ్యంలో నాగన్నను హత్య చేసి ఉంటారనే ఆరోపణలు వస్తున్నాయి. చెంచుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారి భూమిని దక్కించుకునేందుకు నాగన్న హత్య చేసేందుకు కూడా వెనకడలేదన్న అనుమానాలు వ్యక్తవుతున్నాయి. చెంచు మహిళ ఈశ్వరమ్మ భూమిని కౌలు తీసుకున్న వ్యక్తులు ఆమెపై పాశవికంగా దాడి చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే.నాగర్ కర్నూల్ ? కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామంలో బాధితురాలు చెంచు మహిళ ఈశ్వరమ్మ, భర్త ఈదన్న తమ వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన వెంకటేశ్ అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చారు. ఆ భూమిలో వెంకటేశ్ ఫిల్టర్ ఇసుక తయారీ కేంద్రం పెట్టుకోగా తన దగ్గరే ఈదన్న, బాధితురాలు ఈశ్వరమ్మ పని చేసేవారు. ఈశ్వరమ్మ పనికి రావడంలేదని ఆమె మర్మంగాలపై కారం చల్లి, డీజిల్ పోసి నిప్పంటించి పాశవికంగా దాడి చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈశ్వరమ్మ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. నిమ్స్ లో ఈశ్వరమ్మను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శించారు. ఆమె కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని నిమ్స్ వైద్యులకు ఆదేశించారు

# తిరుమల క్యూ కాంప్లెక్స్ కంపార్ట్మెంట్లలో

## మళ్ళీ మొదలైన అన్న ప్రసాదం పంపిణీ

**తిరుమల** తిరుమల క్యూ కాంప్లెక్స్ కంపార్ట్మెంట్లలో అన్న ప్రసాదం పంపిణీ మళ్ళీ మొదలైంది.దాంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నిజానికి ఇది చాలా చిన్న వార్త అనుకుంటారు చాలామంది కానీ ఆ క్యూలైన్లలో వేచి ఉండే వాళ్లకు ప్రత్యేకించి పిల్లలు సుగర్ పేషెంట్లు ముసలోళ్లకు బాగా తెలుసు దీని విలువ ఏంటనేది. కంపార్ట్మెంట్లలో ఉండే భక్తులకు ఇదే మహాప్రసాదం అలాగే వెంగమాంబ అన్నసత్రంలో భోజనం యొక్క నాణ్యత కూడా బేషుగ్గా ఉందని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఫిర్యాదులుపై విచారణ జరిపి

# చట్ట పరిదిలో న్యాయం చేస్తాం

### - జిల్లా ఎస్పీ. కె.రఘువీర్ రెడ్డి

**నంద్యాల** నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం (24-06-2024) నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి. జి ఆర్. ఎస్) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఫిర్యాదిదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర ,ఎస్పీ సిసి నాగరాజు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో

# సరైన బోధనా పద్ధతులు పాటించాలి



అంగన్వాడీ కేంద్రాలలో సరైన బోధనా పద్ధతులు పాటించాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి అన్నారు. సోమవారం మంథని పట్టణంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంథని మహిళా మండలి కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు ఫ్రీ స్కూల్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి, ఎంపీపీ కొండా శంకర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని ఇవ్వాలని, ఆటపాటలతో అర్థమయ్యే విధంగా బోధన చేయాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనలో మేరకు అది ఒక్కరూ విధులపై బాధ్యతగా సమయపాలన పాటిస్తూ ప్రణాళికతో అంగన్వాడి కేంద్రాల నిర్వహణను కొనసాగించాలన్నారు. అనంతరం సిడిపిఓ స్వరూప మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల చేపడుతున్న సంస్కరణల కారణంగా అంగన్వాడి కేంద్రాలకు నూతన శోభ సంతరించుకుంటుందని.ఈ విద్యా సంవత్సరం నుండి నూతనంగా అంగన్వాడి కేంద్రాల్లో 3-6 ఏండ్ల వయసు ఉన్న వారికి పూర్వ ప్రాథమిక విద్యను అందించనున్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సిపతి బాణయ్య కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ అనిల్, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీ మారిన జగిత్యాల ఎమ్మెల్యే

# తన పదవికి రాజీనామా చేయాలి




బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా విజయం సాధించి కాంగ్రెస్ పార్టీలో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని మంథని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏగొలపు శంకర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య డిమాండ్ చేశారు. సోమవారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గెలిచిన ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారడం సిగ్గుచేటని వారు తీవ్రంగా మండిపడ్డారు. జాగృతి అధ్యక్షురాలు కవిత అండతో ఆయన ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. అధికార పార్టీలో చేరాలనుకుంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి చేరాలని అంతేతప్ప ఒక పార్టీ గుర్తు మీద గెలిచి మరొక పార్టీలో చేరడం సరికాదని వారు అసహనం వ్యక్తం చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ తక్షణమే బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు క్షమాపణ కోరాలని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని వారు తీవ్రంగా హెచ్చరించారు. పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించే అధికార పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, ఎంపీటీసీ చెరుకు తోట ఓదెలు, జనగామ సంతోష్, వేముల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను

# సత్వరమే పరిష్కరించాలి

**పెద్దపల్లి** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ , జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, ఆర్డీఓ బి.గంగయ్య లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు

. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. గోదావరిఖని విటల్ నగర్ కు చెందిన మహమ్మద్ రెహాజుద్దిన్ తాను ఎంఏ ఇంగ్లీష్, పిజిడిసిఏ పూర్తి చేసానని, తనకు కలెక్టరేట్ లో లేదా ప్రభుత్వ రంగ కార్యాలయంలో ఏదైనా విభాగంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ గాని, రికార్డ్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ కాంట్రాక్ట్ పద్ధతిన ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటికి రాస్తూ అవకాశం, అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట్ కు చెందిన దాముక వెంకటమ్మ తన భర్త మరణించినందున తనకు ప్రభుత్వం అందజేసే వితంతువుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో కు రాస్తూ విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఎం.సురేష్ తండ్రి పేరు రాజయ్య ఇప్పలపల్లి నివాసుడైన కొమురయ్య కు తనకు ఆర్థిక తగాదాలు ఉన్నాయని, కొమురయ్య సర్వే నెంబర్ 786/బి/3/2 లో గల భూమిపై తాను సుల్తానాబాద్ కోర్టులో దావా వేయడం జరిగిందని, ఇట్టి సర్వే నంబర్లలో ఎలాంటి మార్పులు, చేర్పులు, లావేదేవీలు జరగకుండా నిలువరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగుండంలో లక్కీ డ్రా ద్వారా ఎంపిక కాబడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు తమకు ఇండ్లను కేటాయించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, వారి దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ వివరాలు తెప్పించుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని లబ్ధిదారుల బృందానికి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ సమావేశాలు ప్రారంభం

ప్రజలు ఆకాంక్షల్ని నెరవేర్చాలి. మాకు వరుసగా మూడోసారి సేవ చేసేందుకు అవకాశం ఇచ్చారు. 10 ఏళ్లలో దేశాభివృద్ధికి కృషి చేశా. కొత్త లక్ష్యాలు చేరుకోవడానికి మనమంతా కృషి చేయాలి. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నాం. రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటాం. సభ్యులందరినీ కలుపుకొని వికసిత్ భారత్ మన సంకల్పం. కొత్త లక్ష్యాలు నిర్దేశించుకుని మనమంతా ముందుకెళ్దాం' అని పేర్కొన్నారు.

### ఎమర్జెన్సీ ఓ మచ్చ

'రేపటితో అత్యయిక పరిస్థితి ఏర్పడి 50 ఏళ్ల పూర్తవుతాయి. దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ ఓ మచ్చలా మిగిలిపోయింది. అప్పుడు జరిగిన పొరపాటు పునరావృతం కాకూడదు. ఈ దేశానికి బాధ్యతాయుతమైన విపక్షం అవసరం. ప్రజాస్వామ్య మర్యాదను కాపాడేలా, సామాన్య పౌరుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతిపక్షాలు నడుచుకుంటాయని ఆశిస్తున్నా.' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# ఐఆర్‌సీటీసీ ఐడీతో వేరేవారికి టికెట్లు బుక్ చేస్తే జైలే

చేసుకున్న వినియోగదారుడు నెలకు 24టికెట్లు, ఆధార్ లింకు లేకుండా అయితే 12టికెట్ల ను బుక్ చేసుకోవచ్చు. ఇది కూడా వినియోగదారుడితోపాటు అతడి కుటుంబీకులకే. వీరు కాకుండా స్నేహితులు, ఇతరులకు టికెట్ బుక్ చేస్తే రైల్వే చట్టం సెక్షన 143 నిబంధనను అతిక్రమించినట్లే. టికెట్ రిజర్వేషన్ వ్యవస్థలో దుర్వినియోగాన్ని కట్టడి చేసేందుకు, పారదర్శకత కోసమే రైల్వేశాఖ ఈ నిబంధన తీసుకు వచ్చింది. ఈ నిబంధనవల్ల చాలామంది వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కోబోతున్నారు. చాలామంది ఐఆర్ సీటీసీకి అధీకృత ఏజంట్లు అవకుండా తమ వ్యక్తిగత ఐడీతో ఇతరులకు కమీషన్ కింద టికెట్లు కొడుతున్నారు. ఈ తరహా చర్యలు పాల్పడేవారందరికీ రైల్వే శాఖ తీవ్ర షాక్ ఇచ్చింది. టికెట్లు కావాలంటే రిజర్వేషన్ కౌంటర్ కు, ఏజంట్ దగ్గరకు ఇకనుంచి వెళ్లాల్సి ఉంటుంది.

# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

ఆమోదం తెలిపింది. ముందుగా మెగా డీఎస్సీ నిర్వహణకు వీలుగా కేబినెట్ ఆమోదం తెలిపింది. జూలై 1 నుంచి డీఎస్సీ నిర్వహణ ప్రక్రియ ప్రారంభించాలని డిసెంబర్ 10 కల్లా దీన్ని ముగించాలని నిర్ణయించారు. అలాగే వివాదాస్పద ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. అటు రాష్ట్రంలో ఎన్నికల హామీ మేరకు వృద్ధులు, దివ్యాంగులు, ఇతర వర్గాలకు పెన్షన్ల పెంపుకు కూడా మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది.దీంతో పాటు రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మూతపడిన అన్న క్యాంటీన్లను తిరిగి తెరిచేందుకు వీలుగా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే వీటిని అందుబాటులోకి తెస్తారు. అలాగే చంద్రబాబు ఐదో సంతకం అయిన నైపుణ్యాల గణన చేపట్టేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. వీటితో పాటు విజయవాడలో ఉన్న వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీ పేరును తిరిగి ఎన్టీఆర్ గా మార్చాలని నిర్ణయించారు. మరోవైపు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలు, శాఖలు నిర్వీర్యం అయ్యాయని భావిస్తున్న ప్రభుత్వం ముందుగా ఏడు ప్రధాన శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేయాలని కేబినెట్లో నిర్ణయించింది. పోలవరం, అమరావతి, లిక్కర్, మైనింగ్, ఫైనాన్స్,విద్యుత్ శాఖలపై ఈ నెలాఖరు నుంచి శ్వేత పత్రాలు విడుదల చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అలాగే గంజాయి అరికట్టడంపైనా కేబినెట్ లో ప్రధానంగా చర్చ జరిగింది. మరోవైపు సచివాలయ ఉద్యోగుల చేత ఇంటింటికీ పెన్షన్ పంపిణీ చేయించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.ఏపీలో గంజాయి నిర్మూలనకు సూచనలు చేసేందుకు ఐదుగురు మంత్రులతో కమిటీ ఏర్పాటు చేస్తూ కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. ఇందులో మంత్రులు అనిత,లోకేష్,కొల్లు రవీంద్ర,సత్య కుమార్,సంధ్యా రాణి సభ్యులుగా ఉంటారు. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య పనులు వెంటనే ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. పాట్ హోల్స్ ను వెంటనే పూడ్చాలని నిర్ణయించారు. అడ్వకేట్ జనరల్ గా దమ్మాలపాటి శ్రీనివాస్ నియామకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. చివరిగా కేబినెట్ భేటీ ముగిశాక మంత్రులతో సీఎం చంద్రబాబు కాసేపు మాట్లాడారు. ఇందులో వారికి తమ శాఖలపై సాధ్యమైనంత త్వరగా పట్టు పెంచుకోవాలని సూచించారు. మంత్రులు తమ శాఖల్లో ఏం జరుగుతుందో తెలుసుకునేలా ఉండాలన్నారు. శాఖల వారీగా ఎలా ముందుకెళ్లాలన్న దానిపై వారికి పలు సూచనలు చేశారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ శాఖలకు మంచి పేరు తీసుకురావాలని చంద్రబాబు మంత్రును కోరారు.

### మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు

- మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీకి మంత్రివర్గ ఆమోదం
- ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుకు మంత్రివర్గ ఆమోదం
- ఏప్రిల్ నుంచి వర్తించేలా రూ.4 వేల పెన్షన్ పెంపునకు క్యాబినెట్ ఆమోదం... పెండింగ్ బకాయిలు కలిపి జులై 1న ఇంటివద్దే రూ.7 వేల పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం
- అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన అంశాలకు మంత్రివర్గ ఆమోదం
- రాష్ట్రంలో గంజాయి కట్టడికి హోంమంత్రి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీ... సభ్యుడిగా నారా లోకేశ్
- 7 అంశాలపై శ్వేత పత్రాల విడుదలకు మంత్రివర్గ నిర్ణయం
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, లా అండ్ ఆర్డర్, పోలవరం, అమరావతి, విద్యుత్, పర్యావరణం, మద్యం అంశాలపై శ్వేతపత్రాల విడుదల
- వైద్య ఆరోగ్య యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ
- పెన్షన్ల పథకానికి ఎన్టీఆర్ భరోసాగా పేరు మార్పు

# రక్షణ శాఖ భూమిని ఇవ్వండి

అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి మాట్లాడారు. తెలంగాణలోని వివిధ రక్షణ శాఖ భూముల బదలాయింపుపై సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం రక్షణ శాఖ భూమిని అప్పగించాలని కోరారు. అలాగే, కరీంనగర్, రామగుండం కనెక్టివిటీ కోసం రక్షణ శాఖ భూముల అప్పగింతపై కూడా విజ్ఞప్తి చేశారు. ప్యారడైజ్ నుంచి బోయినపల్లి, సుచిత్ర రహదారిలో రోడ్డు చిన్నగా ఉండి, ట్రాఫిక్ జామ్ అవుతుంటుంది. ఈ మార్గంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం రక్షణ శాఖ భూమిని అప్పగించాలని కోరారు. అలాగే, కొన్ని జిల్లాల్లో సైనిక్ స్కూల్స్ పెంపు కోసం విజ్ఞప్తి చేశారు. మరోవైపు, కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి ఖట్టర్‌ను సీఎం రేవంత్ కలవనున్నారు.రైతులకు రూ.2 లక్షల వరకూ పంటరుణాలు మాఫీ చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం ఇప్పటికే ఆమోదం తెలిపింది. దీనికి అవసరమైన రూ.31 వేల కోట్లను రుణాలుగా సేకరించేందుకు ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఈ అంశంపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రితో లేదా ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి భేటీ కానున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన రెండు రోజుల పాటు సాగనుంది. సోమ, మంగళవారాల్లో ఆయన ఢిల్లీలోనే ఉండనున్నారు.

ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పలు విషయాల్లో హైకమాండ్‌తోనూ సమావేశం కానున్నారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ అధిష్ఠానంతో సీఎం రేవంత్ చర్చలు జరపనున్నట్లు సమాచారం.మంత్రివర్గ విస్తరణ జులై మొదటి వారంలో ఉండవచ్చని పార్టీ నేతలు భావిస్తున్నారు. కొందరు ఆశావహులు ఇప్పటికే ఢిల్లీలో పార్టీ నేతల ద్వారా పైరవీలు చేయిస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి పదవులు ఎవరెవరికి కేటాయించాలన్న విషయంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చలు జరపనున్నారు. ముఖ్యమంత్రి పదవితోపాటు పీసీసీ అధ్యక్షుడిగా కూడా రేవంత్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ పదవీకాలం మూడేళ్లు. ఇది జూన్ 27వ తేదీతో పూర్తవుతున్న నేపథ్యంలో, ఈ అంశంపైనా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్ర నేత రాహుల్ గాంధీలతో ఆయన చర్చించనున్నారని సమాచారం. ఇప్పటికే పీసీసీ పదవి రేసులోనూ పలువురు కీలక నేతలు ఉన్నారు. ఈ విషయంపైనా ఢిల్లీలో లాబీయింగ్ జరుగుతున్నట్లు సమాచారం. అయితే పార్లమెంటు సమావేశాల నేపథ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలంతా బిజీగా ఉన్న నేపథ్యంలో ఈ అంశాలపై చర్చకు కొంత సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఆ కేసులో నా ప్రమేయం లేదు

పిటిషన్ వేశారు. 2011లో జరిగిన రైలు రోకో సందర్భంగా పోలీసులు తనపై పెట్టిన కేసు ప్రస్తుతం ప్రజాప్రతినిధుల కోర్టులో ఉండగా దాన్ని కొట్టేయాలంటూ పిటిషన్‌లో కేసీఆర్ కోరారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా రైల్ రోకోకు కేసీఆర్ పిలుపునిచ్చారంటూ పోలీసులు ప్రజాప్రతినిధుల కోర్టుకు నివేదిక అందజేశారు. 2011 అక్టోబర్ 15, 16, 17 తేదీల్లో రైల్ రోకోకు కేసీఆర్ పిలుపునిచ్చారంటూ నివేదికలో పోలీసులు తెలిపారు. రైలు రోకో వల్ల రైళ్ల రాకపోకలకు, రైల్వే ఉద్యోగుల విధులకు తీవ్ర ఆటంకం కలిగిందని పోలీసులు వివరించారు. అయితే ఈ పిటిషన్‌పై స్పందించిన కేసీఆర్ తాను ఎలాంటి రైలు రోకోకు పిలుపునివ్వలేదని ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. ఎవరో ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా పోలీసులు తనపై కేసులు నమోదు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. రైల్ రోకో ఘటన తర్వాత మూడేళ్లకు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని కేసీఆర్ వివరించారు. ఆ కేసులో ఎలాంటి బలం లేదని.. దాన్ని కొట్టేయాలంటూ ఉన్నత న్యాయస్థానానికి కేసీఆర్ విజ్ఞప్తి చేశారు.

# స్కాన్ చేయండి.. సలహాలు ఇవ్వండి

పరుగులు పెట్టిస్తున్న పవన్ కళ్యాణ్ జనతా దర్బార్ నిర్వహిస్తూ ప్రజల సమస్యలు కూడా వింటున్నారు. జనసేన కార్యాలయం వద్ద జనవాణి నిర్వహిస్తూ బాధితుల సమస్యలు వింటూ వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ మరో నిర్ణయం తీసుకున్నారు. సాంకేతికత సాయంతో తమకు కేటాయించిన శాఖలను సమర్థంగా నిర్వహించేందుకు జనసేనాని ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ క్రమంలోనే జనసేన చేపట్టిన శాఖలకు సంబంధించి ఎవరైనా సూచనలు, సలహాలు ఇవ్వాలనుకుంటే స్కాన్ చేసి సలహాలు పంపండి అంటూ జనసేన పేర్కొంది. ఈ మేరకు అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఏపీ ప్రజలకు సూచించింది. ఎవరైనా సలహాలు, సూచనలు ఇవ్వాలనుకుంటే క్యూఆర్ కోడ్ స్కా్న చేయడం ద్వారా లేదంటే లింక్ ద్వారా గూగుల్ ఫామ్ నింపాలని జనసేన సూచించింది. ఈ మేరకు క్యూఆర్ కోడ్, లింక్‌లను ఎక్స్‌లో ట్వీట్ చేసింది. ఈ గూగుల్ ఫామ్‌లో మన పేరు, మొబైల్ నంబరు నింపడంతో పాటుగా ఏ శాఖకు సంబంధించిన సలహాలు లేదా సూచనలు ఇవ్వాలనుకుంటున్నామో దానిని ఎంచుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఏ జిల్లా అనేది వివరాలు నింపి సబ్మిట్ కొట్టాలి. దీని ద్వారా ఆయా శాఖలను ఎలా సమర్థంగా నిర్వహించాలనే దానిపై ప్రజల నుంచి అభిప్రాయాలను జనసేన సేకరిస్తోంది. దీనిపై నెటిజనం నుంచి కూడా మంచి స్పందన వస్తోంది. మంచి ఆలోచన అని.. ఇందులో మరికొన్ని అంశాలను కూడా చేర్చాలంటూ నెటిజనం కోరుతున్నారు.మరోవైపు గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ రాజ్, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ఆయా శాఖలపై సమీక్షలు నిర్వహించి ఇప్పటికే అధికారులకు పలు సూచనలు చేశారు. అటు నాదెండ్ల మనోహర్ సైతం పౌరసరఫరాలశాఖకు సంబంధించి స్టాక్ పాయింట్లను తనిఖీ చేస్తూ అక్రమార్కులను గుర్తించే పనిలో ఉన్నారు. ఇప్పుడు తాజాగా చేపట్టిన ఈ ప్రజాభిప్రాయ సేకరణ మరిన్ని మంచి ఫలితాలు ఇస్తుందని నెటిజనం అభిప్రాయపడుతున్నారు.

# పాలనా, ప్రక్షాళన దిశగా తెలంగాణ సర్కార్

శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఆమ్రపాలితో పాటు మొత్తం 44 మంది ఐఏఎస్ లకు రేవంత్ రెడ్డి సర్కారు స్థానచలనం కల్పించింది. జీఏడీ ముఖ్య కార్యదర్శిగా సుదర్శన్ రెడ్డి, కార్మిక ఉపాధి శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శిగా సంజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్, యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడల శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణీప్రసాద్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చేనేత, హస్తకళల ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్ ను ప్రభుత్వం నియమించింది. దీంతో పాటు హ్యాండ్లూమ్స్, టీజీసీవో హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఎండీగా ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించింది. సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ సందీప్ కుమార్ సుల్తానియాను ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించిన ప్రభుత్వం ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలను కట్టబెట్టింది. మరో ఐఏఎస్ అధికారి అహ్మద్ నదీమ్ ను అటవీ, పర్యావరణ శాఖల ముఖ్య కార్యదర్శిగా నియమిస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా అహ్మద్ నదీమ్ కు టీపీటీఆర్ఐ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సయ్యద్ అలీ ముర్తాజా రిజ్వీని కమర్షియల్ టాక్సెస్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్ మెంట్ కు బదిలీ చేశారు. రవాణా శాఖ కమిషనర్ గా వ్యవహరిస్తున్న డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రసాద్ ను రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖకు బదిలీ చేస్తూ ఇలాంబరితిని రవాణా శాఖ కమిషనర్ గా నియమించింది. అయితే, ఇలాంబరితి బాధ్యతలు స్వీకరించే వరకూ రవాణా శాఖ కమిషనర్ గానూ అదనపు బాధ్యతలు నిర్వహించాలని డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రసాద్ కు ప్రభుత్వం సూచించింది.

# తెలంగాణలో త్వరలో కొత్త విద్యుత్ పాలసీ

సోమవారం భట్టి విక్రమార్క పర్యటించిన అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇంధన శాఖ సిఎండి ఎస్ .ఏ. ఎం.రిజ్వీతో పాటు స్థానిక ఎమ్మెల్యేలతో సమావేశం అయ్యారు. ఒక సీజన్లో 3 నెలల్లో 60 కోట్ల విలువైన విద్యుత్తును ఉత్పత్తి చేస్తామన్నారు. బీఆర్ఎస్ హయాంలో కేవలం రూ.2 కోట్లు ఖర్చు అయ్యే మరమ్మతులపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం కారణంగా రూ.60 కోట్ల విలువైన విద్యుత్తును కోల్పోవడం అర్థం లేని పని అన్నారు. మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ 'శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ హైడెల్ జెన్కో ప్రాజెక్టు రాష్ట్రానికి గర్వకారణమైంది. ప్రపంచవ్యాప్తంగా సాంకేతికంగా ప్రసిద్ధిగాంచిన హిటాచి సంస్థ ఈ ప్రాజెక్టును నిర్మించింది. ఈ ప్రాజెక్టుతో తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టులో 2020లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదం దుర్ఘటన బాధాకరం. నాటి షార్ట్ సర్క్యూట్ ప్రమాదం నుంచి యూనిట్ ని కాపాడే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. వారి శాంతి చేకూరాలి. బాధిత కుటుంబాలకు ఎప్పుడు ఏం కావాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అండగా ఉంటుంది. ప్రస్తుతం ప్రతి పనికి, అభివృద్ధికి విద్యుత్ అనేది ప్రధాన ఆధారంగా ఉంది. జెన్కో ప్రాజెక్టుకు సంబంధించి త్వరగా నిర్ణయాలు తీసుకుంటే, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తి ఇక్కడ సాధించవచ్చు. దాంతో తక్కువ ధరలకే తెలంగాణ ప్రజలకు విద్యుత్తు అందించే అవకాశం ఉంది. గత ప్రమాదం నుంచి పని ప్రాంతాల్లో భద్రతాపరంగా ఏం చర్యలు తీసుకున్నారని అధికారులను ప్రశ్నించారు. ప్లాంట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని అధికారులు కనెక్ట్ చేసుకోవాలి. ప్లాంట్ లోకి వచ్చే ప్రతి మనిషికి చిన్న ఆక్సిజన్ సిలిండర్ తప్పనిసరిగా ఇవ్వాలి. భద్రతా చర్యల విషయంలో నిధులు సమస్య కాదు, మనిషి ప్రాణం విలువైనది, స్వీపర్ నుంచి సీఈ వరకు ఇదే సూత్రం వర్తిస్తుందని' పేర్కొన్నారు. ప్లాంట్ లో అధికారులు, సిబ్బంది, కార్మికుల భద్రతకు సంబంధించి కమిటీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. టైల్ పాండ్ తెగిపోయింది మరమ్మతులు చేయలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. దీనికి సంబంధించి ఎమ్మెల్యేలు ప్రతిపాదిస్తూ లేఖలు ఇస్తే వెంటనే ఆ పనులు చేపడదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని, విద్యుత్ శాఖలో స్వీపర్ నుంచి సీఈ వరకు అంతా ఒక కుటుంబంలా పనిచేయాలని ఆయన సూచించారు. మీకు సమస్య వచ్చినా వినడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ఆర్టిజన్ల రెగ్యులరైజేషన్, ఉద్యోగులకు డి మోషన్స్ వంటి అంశాలు తన దృష్టికి వచ్చాయని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, మెగా రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాజేష్ రెడ్డి, పరిణికా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పీఎంను మించిన వైఎస్ జగన్ సెక్యూరిటీ

టీడీపీ ప్రభుత్వానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి.

### ప్రధానికి కూడా అంత భద్రత లేదట

మాజీ సీఎం జగన్ భద్రతా మాన్యువల్ ఉల్లంఘించారని, సెక్యూరిటీ విషయంలో అవకతవకలకు పాల్పడ్డారని టీడీపీ నేతల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి కూడా లేనంతగా భద్రతను జగన్ ఏర్పాటు చేసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. జగన్ ప్యాలెస్‌ల వద్ద ఏకంగా 986 మందితో భారీగా భద్రత ఏర్పాటు చేసుకున్నట్లు టీడీపీ వర్గాలు ఆరోపించాయి. తాడేపల్లి, హైదరాబాద్, పులివెందులలోని నివాసాల వద్ద ఈ భద్రత ఏర్పాటు చేసినట్లు ఫిర్యాదులు అందాయి. అంతే కాదు.. తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ 30 అడుగుల ఐరన్ వాల్ ఏర్పాటు చేసుకున్నారని, భద్రతా నియమాలను ఉల్లంఘించారని టీడీపీ వర్గాలు ఆరోపించాయి. దీంతో కొత్తగా వచ్చిన చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం జగన్ భద్రత అంశంపై ఆరా తీస్తున్నట్లు సమాచారం.

### జగన్ ఇంటి చుట్టూ ఐరన్ ఫెన్సింగ్

జగన్ సీఎంగా ఉన్నప్పుడు తన క్యాంపు కార్యాలయం చుట్టూ 20 అడుగుల ఎత్తులో ఐరన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయించారు. బస్సు యాత్రలో దాడి జరిగిన తరువాత ఆయన భద్రత దృష్ట్యా రూ.1.13 కోట్లు ఖర్చు చేసి క్యాంపు కార్యాలయం చుట్టూ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. దీనిపై టీడీపీ నేతలు విమర్శలు ఎక్కుపెట్టారు.

ప్రభుత్వ సొమ్మును జగన్ సొంత సొమ్ములా ఖర్చు పెట్టారని విమర్శలు చేశారు. అయితే దీనిపై వైసీపీ నేతలు సైతం ఘాటుగానే సమాధానం ఇచ్చారు. ఏపీ ఎన్నికల సమయంలో జగన్‌పై హత్యాయత్నం జరగడంతో సెక్యూరిటీ అధికారులు కొన్ని సూచనలు చేసినట్లు చెప్పారు. చుట్టూ ఎత్తైన భవనాలతో పాటుగా పక్కనే బకింగ్‌హామ్ కెనాల్ కాల్వ గట్టు ఎత్తులో ఉండడాన్ని అధికారులు గమనించి స్నైపర్ షాట్స్‌ను నిలువరించే విధంగా ఇంటి చుట్టూ ఈ గ్రిల్స్ ఏర్పాటు చేశారని చెబుతున్నారు. దీనిపై సైతం అధికారులు ఆరా తీస్తున్నట్టు సమాచారం. త్వరలోనే విచారణకు ఆదేశించే అవకాశముంది.

# కాంగ్రెస్‌లో చేరికల సైడ్ ఎఫెక్టులు

అత్యంత సన్నిహితుడు అయిన సంజయ్ కుమార్ ఇలా హ్యాండివ్వడంతో బీఆర్ఎస్ లో పెద్ద సంచలనం అయింది. అయితే ఈ చేరిక కాంగ్రెస్ లోనూ అలజడికి కారణం అవుతోంది. జగిత్యాల నుంచి కాంగ్రెస్ పార్టీకి అత్యంత సీనియర్ అయిన తాటిపర్తి జీవన్ రెడ్డి ఉన్నారు. ఆయన చాలా ఆయన 1983 నుంచి రాజకీయాల్లో ఉన్నారు. మొదట టీడీపీ నుంచి గెలిచి తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పట్నుంచి జగిత్యాల నుంచి ఆయనే పోటీ చేస్తూ వస్తున్నారు. కాంగ్రెస్ తరపున ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. తెలంగాణ ఉద్యమం ఊపందుకున్న తర్వాత ఆయన వరుసగా మూడు సార్లు ఓడిపోయారు. గత రెండు సార్లు ఆయనపై బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన డాక్టర్ సంజయ్ కుమార్ గెలిచారు. సంజయ్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు.తనపై గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కనీసం తనకు చెప్పకుండా పార్టీలో చేర్చుకోవడంపై తాటిపర్తి జీవన్ రెడ్డి అసహనానికి గురయ్యారు. తనకు ఏ మాత్రం గౌరవం ఇవ్వడం లేదని ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి వ్యవసాయం చేసుకుంటానని ఆయన చెబుతున్నారు.2018లో ఓడిపోయిన తర్వాత ఆయన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అయినప్పటికీ గత ఎన్నికల్లో ఆయనకు జగిత్యాల నుంచి టిక్కెట్ లభించింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి కూడా టిక్కెట్ లభించింది. బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌కు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ పరాజయం పాలయ్యారు. ఇప్పుడు సంజయ్ కుమార్ కాంగ్రెస్ లో చేరితే ఇక తనకు రాజకీయ భవిష్యత్ ఉండదని ఆయన అనుకుంటున్నారు. తన సీనియార్టీకి తగ్గట్లుగా ఓడిపోయినప్పటికీ మంత్రి పదవి వస్తుందని ఆయన అనుకుంటున్నారు .కానీ అలాంటి చాన్స్ లేకపోగా ఇప్పుడు తన సీటుకే ఎసరు పెడుతున్నారని ఆయన నమ్ముతున్నారు. జీవన్ రెడ్డి అసంతృప్తి గురించి తెలుసుకుని కాంగ్రెస్ నేతలు ఆయనను బుజ్జగించేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే నలభై ఏళ్ల పాటు చేసిన రాజకీయంలో గౌరవంగా బతికానని ఇప్పుడు ఇలాగే కొనసాగితే తన గౌరవం పోతుందని రాజకీయాల నుంచి విరమించుకుని వ్యవసాయం చేసుకుంటానని ఆయన చెబుతున్నట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో జోరుగా సాగుతున్న చేరికల వల్ల మరికొన్ని సైడ్ ఎఫెక్టులు కనిపించే అవకాశాలు ఉన్నాయి.

### ఆయనకు హామీ ఇచ్చే స్థాయిలో లేం: శ్రీధర్ బాబు

జీవన్ రెడ్డి ఎల్లప్పుడూ పార్టీ కోసమే పని చేశారన్నారు. ఆయన ఎప్పుడూ ప్రజల పక్షాన కాంగ్రెస్ పక్షానే నిలబడ్డారన్నారు. కానీ నిన్నటి ఘటనతో ఆయన మనస్తాపానికి గురయ్యారన్నారు. ఈ విషయం తెలియగానే ఇక్కడకు వచ్చి చర్చలు జరిపినట్లు చెప్పారు. ఆయన అసంతృప్తిని పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, కేసీ వేణుగోపాల్ దృష్టికి తీసుకువెళతామన్నారు. జగిత్యాల కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. 40 ఏళ్లుగా పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న ఆయన అలాగే ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఆయన కఠిన పరిస్థితుల్లో కాంగ్రెస్ పక్షాన నిలబడ్డారన్నారు. జీవన్ రెడ్డి చాలా పెద్ద నాయకుడని అలాంటి వారికి హామీ ఇచ్చే స్థాయిలో తాము లేమన్నారు. కానీ వారు అధైర్యపడవద్దని మాత్రం కోరుతున్నామన్నారు.

# అత్యాచార కేసులో రేవణ్ణ పెద్ద కొడుకు

**బెంగళూరు :** మాజీ ప్రధాని దేవగౌడ కుటుంబాన్ని వరుస లైంగిక వేధింపుల కేసులు నిద్ర లేకుండా చేస్తున్నాయి. మాజీమంత్రి రేవణ్ణ చిన్నకొడుకు ఇప్పటికే లైంగిక వేధింపుల కేసులో కటకటాల్లో ఉంటే, ఆయన పెద్ద కొడుకు కూడా ఇలాంటి కేసులోనే అరెస్ట్ అయ్యాడు. అయితే పార్టీ కార్యకర్తపై అత్యాచారం చేసిన కేసులో అరెస్టయ్యారు సూరజ్ రేవణ్ణ. ఈ కేసును కేసును అఎఆకి బదిలీచేసింది కర్నాటక ప్రభుత్వం. ఎమ్మెల్సీ సూరజ్ రేవణ్ణపై అసహజ లైంగికచర్య ఆరోపణలు వచ్చాయి. 27 ఏళ్ల జేడీఎస్ కార్యకర్తపై సూరజ్ లైంగికదాడికి సంబంధించి కేసు నమోదైంది. హాసన్ జిల్లాలోని ఫామ్‌హౌస్‌లో ఈనెల 16న సూరజ్ రేవణ్ణ లైంగికదాడికి పాల్పడినట్లు పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సూరజ్ రేవణ్ణని అరెస్ట్ చేశారు. తనపై వచ్చిన ఆరోపణలను సూరజ్ రేవణ్ణ తోసిపుచ్చారు. 5 కోట్ల రూపాయలు ఇవ్వనందుకే ఆరోపణలు చేశాడని అంటున్నారు సూరజ్ రేవణ్ణ.సూరజ్ రేవణ్ణ తనపై లైంగికదాడి చేసినట్టు బాధితుడు స్వయంగా కర్నాటక డీజీపీకి ఫిర్యాదు చేశాడు. సూరజ్ రేవణ్ణ జేడీఎస్ తరపున ఎమ్మెల్సీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2022లో హాసన్ జిల్లా స్థానిక సంస్థల నుండి శాసనమండలికి ఎన్నికయ్యారు. అత్యాచారం కేసులో ఆయన్ను సీఐడీ అధికారులు లోతుగా విచారించారు.

# ఎమెర్జెన్సీకి 50 ఏళ్లు...

**న్యూఢిల్లీ :** 8వ లోక్‌సభ సమావేశాలు వాడిగావేడిగా మొదలయ్యాయి. సభ కొత్తదయినా, వేడి మాత్రం రీ ఫ్రెష్ అయింది. విపక్షాలు ధర్నా మొదలుపెట్టడానికి ముందే, ప్రధాని మోదీ బౌన్సర్ వేశారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి రేపటికి 50 ఏళ్లని సందర్భంగా, ఈ అంశాన్ని ప్రస్తావించి విపక్షంపై నిప్పులు చెరిగారు. రాజ్యాంగాన్ని ముక్కలు చేసి, దేశాన్ని ఒక జైలుగా మార్చిన ఎమర్జెన్సీ అనే మచ్చ ఏర్పడి రేపటికి 50 ఏళ్లు అవుతుందని ప్రధాని మోదీ అన్నారు. 50 ఏళ్లనాటి తప్పును పునరావృతం చేసే సాహసం మున్ముందు ఎవరూ చేయకుండా దేశ ప్రజలు సంకల్పం తీసుకుంటారని ప్రధాని మోదీ చెప్పారు. ప్రజలను నినాదాలు అవసరం లేదనీ, విధానాలు కావాలని, అందుకే విపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రధాని మోదీ సూచించారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని.. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. సామాన్య ప్రజల ఆకాంక్షలకు తగినట్లు పనిచేయాలని ప్రధాని మోదీ కోరారు.. కాగా.. ప్రధాని మోదీ వ్యాఖ్యలపై విపక్షం నిరసన వ్యక్తంచేసింది.. రాజ్యాంగం ప్రతులను చేతపట్టుకుని.. కేంద్రం తీరుపై ఇండియా కూటమి నిరసన తెలిపింది. పార్లమెంటులోకి వెళ్లేముందు విపక్షాలు కలసికట్టుగానూ, విడివిడిగానూ ధర్నాచేశాయి. రాజ్యాంగాన్ని మోదీ సర్కారు కాలరాస్తోందని విమర్శించాయి. రాజ్యాంగం ప్రతులను చేతబూని, ఇండియా కూటమి ఎంపీలు నిరసన ప్రదర్శన చేపట్టారు.రాజ్యాంగంపై ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా దాడులు చేస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ విమర్శించారు. ఈ దాడులు ఆమోదయోగ్యం కావన్నారు. దేశ రాజ్యాంగాన్ని ఏ శక్తి కూడా టచ్ చేయలేదని అన్నారు. ఎమర్జెన్సీ గురించి మోదీ ఇంకెన్నిసార్లు మాట్లాడతారంటూ కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ మల్లికార్జున ఖర్గే నిలదీశారు. మోదీ అప్రకటిత ఎమర్జెన్సీ విధించారని ఆయన మండిపడ్డారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాలన్న తమ ప్రయత్నానికి ప్రజలు మద్దతు పలికారన్నారు ఖర్గే.పార్లమెంట్‌లో లోక్‌సభ సభ్యుల ప్రమాణం స్వీకారం కొనసాగుతోంది. ప్రధాని మోదీతో ప్రమాణస్వీకారాలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత కేంద్ర మంత్రుల ప్రమాణాలు కొనసాగాయి.. తెలుగు రాష్ట్రాలకు చెందిన కేంద్ర మంత్రులు తెలుగులో ప్రమాణం చేశారు. కేంద్ర మంత్రు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ ఎంపీలుగా ప్రమాణం చేశారు. తొలిరోజున 280 మంది ఎంపీలు ప్రమాణం చేస్తారు. ఇవాళ లోక్‌సభలో ఏపీ ఎంపీలు ప్రమాణం చేయనుండగా.. రేపు తెలంగాణ ఎంపీలు ప్రమాణం చేస్తారు.

# హజ్ యాత్రలో 98కి చేరిన మృతులు

**న్యూఢిల్లీ :** సౌదీ అరేబియాలో ఈ ఏడాది ఎండలు దంచికొడుతున్నాయి.. 50డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు.. తీవ్రమైన వేడి.. ఉక్కపోతలో మాడిమసైపోతున్నారు.. ఈ తీవ్రమైన ఎండల్లోనే హజ్ యాత్ర కొనసాగింది.. ఎండ వేడిమికి హజ్ యాత్రకు వెళ్లిన 1300 మందికి పైగా యాత్రికులు మరణించారు. వారిలో 83 శాతం మంది చట్టవిరుద్ధంగా మక్కాకు వచ్చినవారేనని అధికారులు చెబుతున్నారు. చనిపోయిన వారిలో 98 మంది భారతీయులు కూడా ఉన్నారు.

ఈ ఏడాది హజ్ యాత్రకు దాదాపు 22 దేశాల నుంచి పది లక్షల మంది యాత్రికులు రాగా.. సౌదీ అరేబియా పౌరులు 2 లక్షల మందికిపైగా హాజరయ్యారు. ఈజిప్టు నుంచి మరో 10 లక్షలకుపైగా ముస్లింలు తరలివచ్చారు. అయితే ఎండలు, వేడి గాలుల వల్ల యాత్రికులు ఉక్కపోతతో ఊపిరాడక చనిపోయారు. మరణాలు సంభవించిన రోజున రికార్డు స్థాయిలో 53 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.మొత్తం 1301 మంది మరణించగా.. వారిలో 660 మందికి పైగా ఈజిప్టు వాసులు ఉన్నారు. 31 మంది మినహా మిగతావారంతా అక్రమంగా హజ్ యాత్రకు వెళ్లినవారే..అయితే చట్టవిరుద్ధంగా హజ్ యాత్రకు వచ్చిన అనేక మందిని సౌదీ అధికారులు వెనక్కి పంపారు.

కొంత మంది ఎలాగోలా మక్కా సహా సమీప ప్రాంతాల్లోని పవిత్ర స్థలాలకు చేరుకున్నారు. అయితే.. వారు ఉండడానికి హోటళ్లు, గూడారులు సహా ఎలాంటి వసతులు లేవు. దీంతో ఎండతాపం నుంచి కాపాడుకునేందుకు వారికి మార్గమే లేకుండా పోయింది. దీనివల్లే మరణాలు ఎక్కువైనట్లు అధికారులు చెబుతున్నారు.హజ్ యాత్ర చరిత్రలో మరణాలు కొత్తేమీ కాదు. ఐదు రోజుల హజ్ యాత్ర కోసం ప్రతి ఏడాది ఏటా దాదాపు 20 లక్షల మంది వరకు సౌదీకి వెళ్తారు. 1990లో హజ్‌యాత్ర సందర్భంగా 1426 మంది చనిపోయారు. 2015 లో మీనాలో తొక్కిసలాట జరిగి 2400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈసారి హీట్‌వేవ్‌తో అత్యధిక మంది ప్రాణాలు కోల్పోయారు.

# పాత్రల సృష్టితో నాగ్ మాయ

## కల్కి పాత్రల చిత్రీకరణపై సర్వత్రా ఆసక్తి








ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ఎపిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ' విడుదలకు సిద్ధం అయిన వేళ సర్వత్రా ఇప్పుడు ఈ చిత్ర విశేషాలపైనే చర్చ సాగుతోంది.. అమితాబ్ బచ్చన్, దీపిక పదుకొణె, కమల్‌హాసన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ క్రమంలో 'కల్కి'లోని కీలక పాత్రలు వేటి ప్రాతిపదికగా తీసుకుని నాగ్ అశ్విన్ డిజైన్ చేసుకుని ఉంటారన్న ఆసక్తి నెలకొంది. శ్రీమహా విష్ణువు పదో అవతారం 'కల్కి'గా అవతరించే ఇతివృత్తాన్ని దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్రంగా తీర్చిదిద్దారు. కల్కి



అవతరించడానికి ముందు అంటే, 2898 ఏడీలో జరిగే పరిణామాలతో ఫిక్షనల్ కథగా ఈ చిత్రం సాగుతుంది. ఈ కథకు మహాభారతంలో అశ్వత్థామ పాత్రను కలుపుతూ డిజైన్ చేసుకున్నారు. భారతంలో అత్యంత శక్తిమంతమైన పాత్ర అశ్వత్థామ. దీనిని బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్ పోషిస్తున్నారు. నుదుటున మణితో పుట్టిన ఆయనకు ఆకలి దప్పులు, మరణం లేవు. ఉత్తర గర్భాన్ని విచ్ఛిత్తి చేసిన కారణంగా కృష్ణుడి శాపం ఇవ్వడంతో శారీరక రోగాలతో బాధపడుతూ కలియుగాంతం వరకూ జీవించాల్సి వస్తుంది. అయితే, 'కల్కి' అవతార ఆవిర్భావానికి అశ్వత్థామ సాయం ఏంటనేది ఆసక్తిగా చూపించనున్నారు. గర్భిణి అయిన దీపిక పదుకొణె పాత్రను కాపాడటం కోసం అశ్వత్థామ పోరాటం చేస్తున్నాడన్నది ప్రచార చిత్రాల ద్వారా అర్థమవుతోంది. ప్రభాస్ ఇందులో భైరవ అనే బౌంటీ హంటర్ పాత్రలో నటిస్తున్నారు. ఈ పాత్రను కూడా పురాణాల నుంచి తీసుకుని డిజైన్ చేసుకున్నట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. భైరవుడు అంటే శివుడి అంశ. ఆయన ఆవిర్భావం కూడా విచిత్రంగా ఉంటుంది. పరమ శివుడికి ఐదు ముఖాలు (తత్పురుష, అఘోర, సద్యోజాత, వామదేవ, ఈశాన) ఉంటాయి. బ్రహ్మ దేవుడికి కూడా ఒకప్పుడు ఐదు ముఖాలు ఉండేవి. శివుడి మాదిరిగానే తనకూ ఐదు తలలు ఉన్నాయని, తాను పరబ్రహ్మంతో సమానమని ఎవరినీ లెక్క చేయకుండా గర్వం తలలకెక్కి అహంకరించాడు. ఒకరోజు నిండు సభలో పరమశివుడిని తన కాళ్లకు నమస్కారం చేయమని అడిగాడు. అప్పుడు శివుడి అంశ నుంచి ఆయనలా ఉండే భైరవుడు పుట్టి, బ్రహ్మ ఐదో తలను తన చేతి వేళ్లతో గిల్లేశాడు. ఆ గిల్లేసిన తల భైరవుడి చేతికి అంటుకుంది. దానిని వదిలించుకునేందుకు లోకాలన్నీ తిరిగినా సాధ్యం కాలేదు. చివరకు శ్రీమహావిష్ణువు సూచన మేరకు కాశీకి రాగానే చేతికి అంటుకున్న తల కిందపడి ముక్కలైంది. వెంటనే ప్రత్యక్షమైన కాశీ విశ్వనాథుడు భైరవుడిని ఆ క్షేత్రానికి పాలకుడిగా చేశాడు. ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలు, యానిమేషన్ సిరీస్ చూస్తే భైరవకు కాశీ ఆనుపానులు మొత్తం తెలుసు. కాశీలో ఉండే ప్రతి ఒక్కరికీ భైరవతో పరిచయమే అన్నట్లు 'భైరవ అండ్ బుజ్జి' యానిమేషన్ సిరీస్‌లోనూ చూపించారు. అశ్వత్థామలాంటి శక్తిమంతమైన వ్యక్తిని కూడా ఎదుర్కొనే బలమున్న పాత్రగా దాన్ని నాగ్ అశ్విన్ తీర్చిదిద్దారు. కాంప్లెక్స్‌కు వెళ్లడమే భైరవ లక్ష్యంగా చూపించినా, పుట్టబోయే 'కల్కి'ని రక్షించే వ్యక్తిగానూ మారే అవకాశం ఉంది. ఎందుకంటే అశ్వత్థామ చేతిలో ఉన్న కర్రలాంటి ఆయుధం ఆ తర్వాత భైరవ చేతిలో ఉన్నట్లు పోస్టర్స్‌లో చూపించారు. 'కల్కి 2898 ఏడీ'లో ప్రతినాయకుడు సుప్రీం యాస్కిన్ పాత్రను కమల్‌హాసన్ పోషిస్తున్నారు. ఆయన గెటప్, ఆహార్యం పూర్తి డిఫరెంట్‌గా ఉన్నాయి. దీంతో ఈ పాత్ర ఎక్కడినుంచి రిఫరెన్స్‌గా తీసుకున్నారా? అన్న ఆసక్తి మొదలైంది. 'కల్కి' టీజర్ విడుదలైన సమయంలో 'కమల్ హాసన్ ఎక్కడ' అని ఒక విలేకరి దర్శకుడు నాగ్ అశ్విన్ ను ప్రశ్నించగా, 'టీజర్ మొత్తంలో ఆయనే ఉన్నారు' అని సమాధానం ఇచ్చారు.



అవును, మానవుడిలో ఉన్న అరిషడ్వర్గాలను తాళ్లుగా చేసుకుని వాటిని మెడకు చుట్టి ఆడిస్తూ ఉంటాడు కలి. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ లోనూ 'ఎన్ని యుగాలైనా మనిషి మారడు.. మారలేదు' అని కమల్‌హాసన్ చెబుతారు. అంటే, మనిషి ప్రాపంచిక సుఖాల కోసం వెంపర్లాడటం ఆపనంతవరకూ కలి మనల్ని పట్టి పీడిస్తూనే ఉంటాడు. 'కల్కి' మూవీలో భైరవకు మిలియన్ యూనిట్స్ సంపాదించి కాంప్లెక్స్‌కు వెళ్లి సుఖమయ జీవితం గడపాలన్న ఆశతో ఎలాంటి పని అయినా చేయడానికి సిద్ధపడతాడు. అంటే తనలో ఉన్న కలిని గుర్తించి, 'కల్కి' కోసం సుప్రీం యాస్కిన్‌తో భైరవ పోరాటం చేస్తాడేమో. ఒకవేళ అదే జరిగే 'భైరవ' కాశీని రక్షించడమే కాదు, పుట్టబోయే 'కల్కి'కి కూడా రక్షకుడిగా మారతాడు. ఈ మూవీలో మరో కీలక పాత్ర పోషిస్తోంది దీపిక పదుకొణె. గర్భిణి అయిన ఈ పాత్రను 'సమ్-80'గా వ్యవహరిస్తున్నారు. 'భగవంతుడి లోపల సమస్త సృష్టి ఉంటుందని అంటారు. అలాంటిది మీ కడుపున ఆ భగవంతుడే ఉన్నాడు' అని ప్రచార చిత్రాల్లో అశ్వత్థామ పాత్ర అంటుంది. అంటే 'కల్కి' పుట్టిబోయేది ఆమె కడుపునే అన్నది అర్థమవుతోంది. శంబల అనే గ్రామంలో విష్ణుయశుడు, సుమతిల కుమారుడిగా 'కల్కి' పుడతాడని పురాణగాథలు చెబుతున్నాయి. సుమతి పేరును షార్ట్ కట్‌లో 'సమ్-80' పిలుస్తున్నట్లు తెలుస్తోంది. మహాభారతం నుంచి రిఫరెన్స్‌గా తీసుకున్నట్లు స్పష్టంగా అర్థమవుతున్న మరో పాత్ర మాళవిక నాయర్ పోషిస్తున్న ఉత్తర. ఆమె అభిమన్యుడి భార్య. మహాభారత సంగ్రామం జరుగుతున్న సమయంలో కౌరవుల పక్షాన నిలిచిన అశ్వత్థామ.. పాండవుల వంశాన్ని నాశనం చేయడానికి ఉత్తర గర్భంపై బ్రహ్మశిరోనామకాస్త్రాన్ని ప్రయోగిస్తాడు. దీంతో ఆమె గర్భం విచ్ఛిత్తి అవుతుంది. అప్పుడు కృష్ణుడు తన యోగమాయతో ఆ పిండాన్ని బతికించి, అశ్వత్థామను రోగాలతో కలియుగం చివరివరకూ జీవించమని శపిస్తాడు. ఇవి కాకుండా 'కల్కి'లో దిశా పటానీ రోక్సీ పాత్ర పోషిస్తోంది. కొన్నేళ్ల తర్వాత కథానాయిక శోభన ఈ మూవీతోనే ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో ఆమె శంబల మహిళ మరియంగా కనిపించనున్నారు. శంబల రెబల్ ఆర్మీలో కీలక వ్యక్తులుగా పశుపతి, అనా బెన్ నటిస్తున్నారు. ప్రభాస్ ఇంటి యజమానిగా బ్రహ్మానందం సందడి చేయనున్నారు. ఇక రాజేంద్రప్రసాద్ పాత్ర ఏంటనేది తెలియాల్సి ఉంది. బుజ్జి పాత్రకు కీర్తి సురేశ్ వాయిస్ ఓవర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇవి కాకుండా ఇంకా చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయని టాలీవుడ్ టాక్. 'సీతారామం' జోడీ దుల్కర్ సల్మాన్, మృణాళ్ ఠాకూర్, విజయ్ దేవరకొండ తదితరులు అతిథి పాత్రల్లో మెరవనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇవన్నీ నిజమో, కాదో



తెలియాలంటే జూన్ 27వ తేదీ వరకూ వేచి చూడాల్సిందే!

## 'థీమ్ ఆఫ్ కల్కి' పేరుతో ఓ వీడియో విడుదల

ప్రభాస్ నటిస్తున్న 'కల్కి 2898 ఏడీ' ఈ నెల27న విడుదలకు సిద్ధమైంది. ఈ క్రమంలో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా 'థీమ్ ఆఫ్ కల్కి' పేరుతో ఓ వీడియోను విడుదల చేసింది. నటి శోభనతోపాటు పలువురు నృతకారిణిలు మధురలో నృత్య ప్రదర్శన చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. వైజయంతీ మూవీస్ పతాకంపై సి అశ్వనీదత్ నిర్మిస్తున్నారు. ప్రభాస్ సరసన దీపికా పదుకోన్ నటించగా అమితాబ్ బచ్చన్, కమల్ హాస న్ దిశాపటానీ కీలక పాత్రలు పోషించారు.




## చిరంజీవితో హరీష్ శంకర్ డైరెక్షన్



సిల్వర్ స్క్రీన్‌పై కొన్ని కాంబినేషన్స్ రాబోతున్నాయంటే క్రేజ్ మామూలుగా ఉండదు. అలాంటి కాంబో మెగాస్టార్ చిరంజీవి -హరీష్ శంకర్. చాలా రోజుల క్రితమే ఈ ఇద్దరు ఓ సినిమా చేయబోతున్నారంటూ నెట్టింట వార్త తెరపైకి వచ్చిందని తెలిసిందే. అయితే మళ్లీ ఎలాంటి అప్‌డేట్ బయటకు రాలేదు. తాజాగా చిరు ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడన్న వార్త ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. హరీష్ శంకర్ ఇటీవలే చిరంజీవికి డ్రాఫ్ట్‌ను వివరించగా.. ఓకే చెప్పాడట. అంతేకాదు ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మించనుందని ఇన్‌సైడ్ టాక్. ఇదే విషయాన్ని త్వరలోనే ప్రకటించనున్నారట మేకర్స్. చిరంజీవి ప్రస్తుతం టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం విశ్వంభర. మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. సోషియో ఫాంటసీ నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విశ్వంభర తర్వాత చిరంజీవి ప్రకటించబోయే కొత్త సినిమా ఇదే అవనుందని అప్పుడే చర్చించుకోవడం మొదలుపెట్టారు అభిమానులు. మిరపకాయ్, గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్స్‌తో ఇండస్ట్రని షేక్ చేసిన హరీష్ శంకర్ ప్రస్తుతం మిస్టర్ బచ్చన్ షూటింగ్‌తో బిజీగా ఉన్నాడు.

## రాజమౌళి,మహేశ్ బాబు కాంబో

### - త్వరలోనే పట్టాలకెక్కనున్నట్లు కీరవాణి వెల్లడి



మహేశ్ బాబు-రాజమౌళి కాంబోలో తెరకెక్కనున్న 'ఎస్-ఎస్ఎంబీ 29' చిత్రానికి సంబంధించిన ఏ వార్త బయటకు వచ్చినా విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ సినిమా ఎప్పుడు ప్రారంభం అవుతోందా? అని అటు మహేష్, ఇటు, రాజమౌళి ఫ్యాన్ ఆతురతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు కీరవాణి ఓ అప్‌డేట్ ఇచ్చారు. 'నేను ఇప్పటి వరకూ ఈ సినిమా సంగీత పనులు మొదలుపెట్టలేదు. ఈ వారమే స్టోరీ లాక్ అయింది. టెస్ట్ షూట్స్ జరుగుతున్నాయి. జులై లేదా ఆగస్టులో మ్యూజిక్ వర్క్ మొదలుపెడతా' అని అన్నారు. ప్రస్తుతం చిరంజీవి హీరోగా నటిస్తున్న 'విశ్వంభర' చిత్రానికి సంగీతం అందిస్తున్న కీరవాణి తాజాగా ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాలు చెప్పారు. ఇక మహేశ్, రాజమౌళి కలిసి సినిమా చేస్తున్నారనే విషయం తెలిసిన క్షణం నుంచే అభిమానుల్లో అంచనాలు మొదలయ్యాయి.. ప్రపంచాన్ని చుట్టి వచ్చే సాహసికుడి కథ కావడం, అందులో మహేశ్ మునుపెన్నడూ చూడని లుక్‌లో కనిపిస్తారనే టాక్ రావడంతో మరింత ఆసక్తి నెలకొంది. ఇప్పటికే మహేష్‌పై ఎనిమిది రకాల లుక్ టెస్ట్‌లు జరిగాయి. అందులో ఏదో ఒక లుక్ ÷నైల్ చేస్తారని టాక్. అలాగే థాయ్‌ల్యాండ్‌లో స్కేటింగ్ తదితర శిక్షలు తీసుకొచ్చారు మహేశ. కె.ఎల్ నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## మరోమారు పోలీస్ ఆఫీసర్‌గా విజయశాంతి

నందమూరి కళ్యాణ్‌రామ్ కథానాయకుడిగా ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్నది. ఈ మూవీలో అలనాటి స్టార్ హీరోయిన్ విజయశాంతి కీలక పాత్ర పోషిస్తున్నారు. వైజయంతీ ఐపీఎస్‌గా ఆమె ఇందులో కనిపించనున్నారు. సోమవారం ఆమె పుట్టిన రోజు సందర్భంగా చిత్ర బృందం ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ మూవీని తెరకెక్కిస్తున్నట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. 'వైజయంతి ఐపీఎస్.. తను పట్టుకుంటే పోలీస్ తుపాకీకి ధైర్యం వస్తుంది.. వేసుకుంటే యూనిఫాంకు పౌరుషం వస్తుంది.. తనే ఒక యుద్ధం.. నేనే తన సైన్యం..' అంటూ కళ్యాణ్ రామ్ చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సయీ మంజ్రేకర్ కథానాయిక




## వార్-2 మూవీపై భారీ అంచనాలు



టాలీవుడ్, బాలీవుడ్ మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి వార్ 2. అయాన్ ముఖర్జీ డైరెక్షన్‌లో స్పై జోనర్‌లో వస్తోన్న ఈ మూవీలో గ్లోబల్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. వార్ 2 ÷-లకైమాక్స్‌లో తారక్, హృతిక్ రోషన్ మధ్య స్టన్నింగ్ ఫైట్ సీక్వెన్స్ ఉంటుందన్ని ÷ట్ మాస్టర్ అనల్ అరసు ఇప్పటికే ఓ అప్‌డేట్ ఇచ్చి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతుండగా.. తాజాగా మరో ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతోంది.వార్ 2 సినిమాకే హైలెట్‌గా నిలిచే ఓ సీన్ ఉందట. ఇంతకీ అదేంటో తెలుసా..? హృతిక్ రోషన్, తారక్ మధ్య వచ్చే హై స్పీడ్ బోట్ ఛేజ్ సీక్వెన్స్. భారత సినీ చరిత్రలో ఇదివరకెన్నడూ చూడని విధంగా.. మరణ మృదంగం వాయిస్తున్నట్టుగా ఒళ్లు గగుర్పొడిచేలా ఈ యాక్షన్ సన్నివేశం ఉండబోతుందని బీటౌన్ సర్కిల్‌లో ఓ వార్త హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవలే ఆరు రోజుల పాటు ఈ సీక్వెన్స్‌ను చిత్రీకరించినట్టు సమాచారం. అయాన్ ముఖర్జీ టీం ఇప్పటికే లాంఛ్ చేసిన వార్ 2 గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. వార్ 2 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. జఖీఈ ÷ూ జనితిలIసబIలో ఇప్పటికే వచ్చిన ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాలు బి÷-గగెస్ట్ హిట్‌గా నిలిచాయి. వీటి తర్వాత వస్తున్న ఆరో ప్రాజెక్టు కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# ప్రభుత్వ జీతాలు చాలడం లేదా.?

## అక్రమ నిర్మాణాలతో మరో జాబ్ చేస్తున్న అధికారులు..?

- కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు కోకోల్లలు
- పత్రికలో కథనాలు వచ్చిన స్పందించని ఎసిపి గిరిరాజ్
- అక్రమ నిర్మాణాలలో సిబ్బంది ఆడింది ఆట పడింది పాట

కాప్రా(ప్రశ్న న్యూస్) జిహెచ్ఎంసిలో టౌన్ ప్లానింగ్ అధికారులకు జీతాలు చాలడం లేదేమో కాబట్టి పార్ట్ టైం జాబ్ అన్నట్లు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు గాలికి వదిలేసి అక్రమ నిర్మాణదారులను వెనకుండి ముందుకు నడిపిస్తున్నారు అని ప్రజలు వ్యంగ్యంగా చెప్పుకుంటున్నారు. ఇందుకు నిదర్శనం చర్లపల్లి ప్రధాన రహదారిపై ఆంధ్ర బ్యాంక్ పక్కనే వెలసిన కమర్షియల్ అక్రమ నిర్మాణం. అధికారుల సిబ్బంది సూచనలు సలహాలతో కాలయాపన చేయకుండా రోజుల వ్యవధిలోనే ప్రధాన రహదారులపై వెలసిపోతున్న అక్రమ నిర్మాణాలు. అక్రమ నిర్మాణాలపై టూ లెట్ లా బ్యానర్లు తగిలించి బిజినెస్ లు చేస్తూ ప్రభుత్వ ఆదాయాలకు గండి కొడుతున్నారు. అధికారులకు లంచాలు ఇచ్చి ఇటు కమర్షియల్ గా బిజినెస్ చేస్తూ నిర్మాణదారులు లబ్ధి పొందుతున్నారు కానీ ప్రభుత్వానికి తీవ్ర నష్టం చేకూరుస్తున్నారు. సామాన్య మానవుడిపై ప్రభుత్వంపై పడుతున్న భారాన్ని పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు. ఓ చిరు వ్యాపారి అదే రహదారిలో వ్యాపారం చేస్తే రోడ్ ఎన్ఫోర్స్మెంట్ అంటూ ఎత్తి పాడేస్తున్నారు. కానీ అదే ఒక రాజకీయ పార్టీ బలంతో సంపన్నులు బిజినెస్ చేస్తే అధికారులతో సహా అందరూ చేతులు కలుపుతున్నారని ప్రజలు వాపోతున్నారు.






రాజకీయ నాయకులని ఎన్నుకుని ప్రజాప్రతినిధులుగా గెలిపిస్తే సామాన్య ప్రజలమైన మాకు తోడుండాలని కానీ వారు డబ్బున్న సంపన్నుల వైపే మొగ్గు చూపుతున్నారు. కనీసం అధికారులైన ప్రజల వైపు ఉంటారా అంటే వారు కూడా రాజకీయ నాయకుల చేతిలోనే కీలుబొమ్మలై ఉంటున్నారు. ఇలాంటి ఆక్రమ నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణి లో ఫిర్యాదు చేసిన అధికారులు లెక్క చేయడం లేదని కాప్రా సర్కిల్ పరిధిలో అవినీతి లక్ష్యంగా అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా తెలుస్తున్నాయని సాధునికలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైన ఉన్నత అధికారులు స్పందించి ఇలాంటి ఆక్రమణ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

### నోటీసులు ఇస్తున్నారో లేరో వాళ్లకే తెలియాలి..

కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నాయి. అధికారులు సిబ్బంది కలిసి అక్రమ నిర్మాణాలకు నోటీసులు కూడా జారీ చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎవరైనా ఫిర్యాదులు చేస్తే వాళ్లకు నోటీసులు ఇచ్చామని తప్పుడు సమాచారం ఇస్తున్నారని పారదర్శకంగా పాలనలేదని నోటీసులు ఇస్తే ప్రజలకు బహిర్గతంగా చూపాలి కానీ ఇక్కడ అలాంటి ఆనవాయితీ లేదు. ఇక్కడ అని కాదు జిహెచ్ఎంసి లో ఎక్కడ ఈ ఆనవాయితీ లేకపోవడంతో అధికారులు సిబ్బంది కలిసి అవినీతిని కట్టడి చేయడం పోయి ప్రోత్సహిస్తున్నారన విమర్శలు ఉన్నాయి. కాప్రా సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలకు రంగులేసిన తర్వాత కూడా భావనాలకు నోటీసులు ఇవ్వకపోవడం చూస్తుంటే ఎంత స్థాయిలో లంచాలు తిన్నారో ఉన్నత అధికారులకే తెలియాలి.

# జీహెచ్ఎంసీ కమిషనర్‌గా లేడీ సింగం

- సమర్ధతకు ఛాలెంజింగ్ పోస్టు, నిరూపించుకుంటారా.?
- అవినీతి అక్రమాలు ప్రక్షాళన చేసేనా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం వారం వ్యవధిలోనే మరోమారు ఐఏఎస్‌ల బదిలీలు చేపట్టింది. గత వారం 18 జిల్లాల కలెక్టర్లను మార్చిన ప్రభుత్వం తాజాగా 44 మంది ఐఏఎస్‌లను బదిలీ చేసింది. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్(జీహెచ్ఎంసీ) కమిషనర్‌గా అమ్రపాలిని నియమించింది. ప్రస్తుత కమిషనర్ రొనాల్డ్ రాస్‌ను ట్రాన్స్‌కో కమిషనర్‌గా బదిలీ చేసింది. తెలంగాణ సర్కార్ తాజాగా తీసుకన్న నిర్ణయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఒక్కసారిగా ఎంత భారీ స్థాయిలో ఐఏఎస్ లు బదిలీ కావడం మార్పు కోసమే అంటూ చర్చ జరుగుతోంది.

### - హెచ్ఎండీఏ నుంచి జిహెచ్ఎంసి కి..

అమ్రపాలి ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ)లో జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ఉన్నారు. ఆమెను జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమిస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రొనాల్డ్ రాస్ సెలవుపై వెళ్లగా అమ్రపాలిని ఇన్‌చార్జిగా నియమించారు. ఆ సమయంలో విధులను సమర్థవంతంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు ప్రభుత్వ ప్రజల ప్రశంసలు పొందారు. ఈ క్రమంలో ఆమెను పూర్తి కమిషనర్‌గా నియమిస్తే సమర్థవంతగా పనిచేస్తారని భావించి ఈ నియామకం చేసినట్లు తెలుస్తోంది.

### - ఒంగోలులో పుట్టి..

అమ్రపాలి సొంత గ్రామం ఒంగోలు నగర చివరన ఉన్న ఎన్.అగ్రహారం. కాటా వెంకటరెడ్డి%-%పద్మావతి దంపతుల మొదటి సంతానం. విశాఖలో ఉన్న చదువులు చదివారు. ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌లో 2010 ఏఐఎస్ బ్యాచ్‌కు చెందిన అమ్రపాలి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకే కేటాయించారు. రాష్ట్రంలో పలు జిల్లాల కలెక్టర్‌గా పని చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేంద్ర సర్వీస్‌లకు వెళ్లారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తిరిగి రాష్ట్రానికి వచ్చారు. ఆమెను జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమించడంపై హర్షం వ్యక్తమవుతోంది.

### - లేడీ సింగంగా..

అమ్రపాలి తన పనితీరుతో లేడీ సింగంగా గుర్తింపు తెచ్చుకున్నారు. విధు నిర్వహణలో చాలా కఠినంగా వ్యవహరిస్తారు. ఎక్కడా రాజీ పడే ప్రసక్తే ఉండదు. అవతలి వాళ్లు ఎలాంటి వారైనా, ఆమె చట్ట ప్రకారం పనిచేసుకుపోతారు. ఎవ్వరినీ కేర్ చెయ్యరు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక ఆమెకు కీలక బాధ్యతలను అప్పగిస్తున్నారు. గతేడాది హెచ్ఎండీఏ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఆ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. 7,200 చదరపు కిలోమీటర్లు, ఏడు జిల్లాల పరిధిలో ఉన్న హెచ్ఎండీఏపై తన మార్కు వేశారు. దీంతో జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ప్రమోషన్ లభించింది.

### - ఆమె ముందున్న సవాళ్లు..

జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమితులైన అమ్రపాలి ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. సిటీ వేగంగా విస్తరిస్తోంది. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి. జనాభా సంఖ్య పెరుగుతోంది. ట్రాఫిక్ సమస్యలు చాలా ఉన్నాయి. కుక్కల పెడద పెరిగింది. వర్షాకాలంలో వరదలు నగరాన్ని



ముంచెత్తుతున్నాయి. మ్యాన్ హెూళ్లు, డ్రెయినేజీలు ప్రమాదకరంగా మారతాయి. ఈ నేపథ్యంలో గ్రేటర్ సిటీని అంతర్జాతీయ స్థాయిలో మరింతగా అభివృద్ధి వైపు నడిపించాల్సిన బాధ్యత ఆమెపై ఉంటుంది.

### అక్రమ నిర్మాణాలను కట్టడి చేసేనా.?

జిహెచ్ఎంసి కమిషనర్లు ఇప్పటివరకు పూర్తిగా విఫలం చెందారు. అక్రమ నిర్మాణాలను కట్టడి చేయడంతో పాటు ఇతర విభాగాలలో తమ సత్తాను చాటలేకపోయారు. అయితే వీటిని పూర్తిస్థాయిలో కట్టడి చేయాలంటే ఆమ్రపాలి సరైన అధికారిని అని కట్టడి చేసి జిహెచ్ఎంసి ఆదాయాన్ని పెంచగలరని నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది.

# మన్యంలో మిస్టరీ

## - కట్టెల కోసం వెళ్తే కనిపించిన వింత ఆకారం - కట్ చేస్తే ఇద్దరు మృతి

అమరావతి (ప్రశ్న న్యూస్) 50 గడపలు ఉన్న ఆ మారుమూల గ్రామంలో 350 మంది నివాసం ఉంటున్నారు. అంతా ఐకమత్యంగా ఉంటూ కొండల మధ్య ప్రశాంతంగా జీవించే ఆ గ్రామస్థులు ఇప్పుడు బిక్కుబిక్కుమంటూ కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. ఇద్దరు గ్రామస్థులు కళ్లెదుటే క్షణాల వ్యవధిలో వాంతులు విరోచనాలతో చనిపోవడం ఇది కచ్చితంగా దెయ్యం పనేనని గ్రామస్థులు నమ్ముతున్నారు. వీరి మూఢనమ్మకాన్ని పక్కనబెడితే గ్రామంలో చావులకు కారణమేంటనేది ఇప్పుడు మిస్టరీగా మారింది. అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా పెదబయలు మండలం అరడకోట పంచాయతీ చుట్టుమెట్ట గ్రామంలో ఈనెల 19వ తేదీన ముగ్గురు మహిళలు సమీపంలోని అడవికి కట్టెలు కోసం వెళ్లారు. అకస్మాత్తుగా పెద్ద శబ్దం వచ్చింది. పాంగి అనసమ్మ అనే గృహిణికి ఒక ఆకారం కనిపించింది. దీంతో పాంగి అనసమ్మ పరుగులు పెడుతూ ఇంటికి వచ్చి పడిపోయింది. స్పృహ కోల్పోయిన పాంగి అనసమ్మను చూసిన తమ్ముడు త్రినాథ్ అదే గ్రామానికి చెందిన భూతవైద్యుడికి విషయం చెప్పాడు. మన్యంలో భూతవైద్యుడిని గొరవడు అని పిలుస్తారు. గొరవడు కిముడు సహదేవ్ పాంగి అనసమ్మకు మంత్రోచ్ఛారణ చేస్తూ విభూది జల్లాడు. ఈ క్రమంలో మంత్రోచ్ఛారణ చేస్తున్న గొరవడు సహదేవ్ ఒక్కసారిగా కుప్పకూలిపోయి వాంతులు విరేచనాలతో మృతి చెందాడు. గ్రామస్థులు ఏమి జరిగిందో అని తెలుసుకొనే లోపే అనసమ్మకు సపర్యలు చేస్తున్న తమ్ముడు త్రినాథ్ గొరవడు సహదేవ్ మాదిరిగానే వాంతులు, విరోచనాలు చేసుకుని




మృతి చెందాడు. క్షణాల వ్యవధిలో ఇద్దరు ఒకే లక్షణాలతో మృతి చెందడంతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. చనిపోయిన ఇద్దరికీ దహన సంస్కారాలు నిర్వహించడానికి గ్రామస్థులు స్మశాన వాటికకు వెళ్లారు. అక్కడ కొందరు చితిని ఏర్పాటు చేస్తున్న సమయంలో ఒకరి నోటి నుండి ఏయ్ మీరెందుకు వచ్చారు, ఇప్పటికే ఇద్దరి పని అయిపోయింది, నీ తొడ భాగం కావాలి అంటూ హెచ్చరించడం గ్రామస్థులను మరింత భయాందోళనకు గురి చేసింది. తమ గ్రామాన్ని దెయ్యం ఆవహించిందని.. ఇంక ఎంత మందిని బలితీసుకుంటుందో అని గ్రామస్థులు భయపడిపోతున్నారు. అయితే, ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో మీడియా బృందం తాజాగా చుట్టుమెట్ట గ్రామాన్ని సందర్శించింది. మీడియాతో మాట్లాడిన గ్రామస్థులు తమ గ్రామానికి దోషం పట్టిందని, దెయ్యాలతో గ్రామానికి ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. గ్రామస్థులు అందరూ ఏ పనికీ వెళ్లకుండా గుంపులు గుంపులుగా రాత్రి పగలూ ఒకే చోట ఉంటున్నారు. వైద్య శాఖకు చెందిన వారు ఆ గ్రామానికి చేరుకొని వైద్య సేవలు అందిస్తున్నారు. అసలు చుట్టుమెట్ట గ్రామంలో ఏమి జరిగింది అనేది ప్రస్తుతానికి అయితే మిస్టరీగానే ఉంది. అధికారులు ఏమైనా చొరవ తీసుకుని మరణాలకు గల కారణాలు తెలుసుకుంటారేమో చూడాలి.

## మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యం

### - ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్‌లో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో మహిళా పారిశ్రామికవేత్తల పాత్ర ఎంతో కీలకమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్‌లో ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు - సమ్మిళిత అభివృద్ధి' అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు వ్యాపారాల్లో తోడ్పాటునందిస్తామని తెలిపారు. వాళ్లు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తోందని శ్రీధర్‌బాబు చెప్పారు. అందులో మహిళా పారిశ్రామికవేత్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు. పారిశ్రామిక విధానంలో భాగంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా ఏర్పాటు చేస్తామన్నారు. ఓఆర్ఆర్ లోపల ఐటీ కంపెనీలకు ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు పరిధిలో పరిశ్రమలు, మిగతా ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు ప్రాధాన్యమిస్తామని శ్రీధర్‌బాబు వివరించారు.

## కేజ్రీవాల్‌కు సుప్రీంలో దక్కని ఊరట

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** ఢిల్లీ సీఎం కేజీవ్రాల్‌కు మరోసారి షాక్ తగిలింది. ఆయన బెయిల్‌పై సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు. ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించి ట్రయల్ కోర్టు తనకు మంజూరు చేసిన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే విధించడంపై ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ఈ నెల 26న విచారించనున్నట్లు వెల్లడించింది. హైకోర్టు ఆదేశాలు వచ్చే వరకూ వేచి చూడాలని స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఆయనకు మళ్లీ నిరాశే ఎదురైంది.



## తెలంగాణలో రహదారుల అభివృద్ధికి సహకరించండి

- విజయవాడ 6 లేన్ల రహదారిని వెంటనే చేపట్టాలి
- ఉప్పల్ ఫ్లై ఓవర్ పనులు త్వరగా పూర్తి చేయాలి
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చించిన మంత్రి కోమటిరెడ్డి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** రోడ్లు, రహదారుల అభివృద్ధి కోసం కేంద్రం ప్రవేశపెట్టిన 'భారత్ మాల' స్థానంలో కొత్త విధానం రాబోతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని జాతీయ రహదారుల అభివృద్ధి, తదితర అంశాలపై చర్చించినట్లు చెప్పారు. హైదరాబాద్-విజయవాడ హైవేను 6 లైన్ల రహదారిగా మార్చాలని కోరాం. ఉప్పల్-ఘట్‌కేసర్ మధ్య రహదారి 40 శాతమే పూర్తయింది. ఈ విషయం మంత్రి వద్ద ప్రస్తావించగా.. రహదారి పనులు త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉప్పల్-ఘట్‌కేసర్ ఫ్లై ఓవర్ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని గడ్కరీ ఆదేశించారు. మంగళవారం కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, భూపేంద్ర యాదవ్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరాం అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. తెలంగాణలో ఓటు షేర్ పెంచుకున్నాని సుస్థిర పాలన అందిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. 2018 నుంచి రీజనల్ రింగ్ రోడ్ పై చర్చ జరుగుతుంది కానీ ముందుకు కదలడం లేదని చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చాక రీజనల్ రింగ్ రోడ్ ఎన్నికల కోడ్ వల్ల ఆలస్యం అయ్యిందని తెలిపారు. హైదరాబాద్ విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారిగా మర్చాలని రోజుకి 60 వేల వాహనాలు తిరుగుతాయని చెప్పారు. 17 ప్రమాద జోన్లను గుర్తించామని తెలిపారు. త్వరగా హైదరాబాద్ - విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారి పనులు చేపట్టాలని కోరామని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు కోసం ప్రత్యేక సమావేశం పెడతామని చెప్పారని తెలిపారు. 16 రోడ్లు పెండింగ్ లో ఉన్నాయని నూతన జాతీయ రహదారుల కోసం మరో సమావేశం ఏర్పాటు చేస్తామని వెల్లడించారని అన్నారు. ఉప్పల్ - ఘాట్ కేసర్ ఫ్లయ్ ఓవర్ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని అధికారులకు నితిన్ గడ్కరీ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. రేపు కిషన్ రెడ్డిని కలుస్తానని తెలిపారు. వచ్చే మూడేళ్లలో రీజనల్ రింగ్ రోడ్డు, విజయవాడ - హైదరాబాద్ 6 లైన్ల రహదారిని పూర్తి చేస్తామని చెప్పారు. ఇకపోతే తెలంగాణలో ఓటు షేర్ పెంచుకున్నాం.. సుస్థిర పాలన అందిస్తున్నామని అన్నారు. హైదరాబాద్ విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారిగా మార్చాలన్నారు.రోజుకూ 60 వేల వాహనాలు తిరుగుతాయని, 370 చోట్ల ప్రమాద జోన్లను గుర్తించినట్లు తెలిపారు.తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌ను మర్యాద పూర్వకంగా కలుస్తామని, రేపు కిషన్ రెడ్డిని కలుస్తామని తెలిపారు. భుపెంద్ర యాదవ్‌తో అటవీ పర్యావరణ అనుమతుల గురించి చర్చిస్తామన్నారు. తెలంగాణ ఎంపీల ప్రమాణస్వీకారానికి హాజరవుతునట్లు తెలిపారు. తాను అభిపవృద్ధి పనుల కోసం వచ్చానని స్పష్టం చేశారు. నేషనల్ హైవే నిధులు ఎక్కువగా తెలంగాణకు ఇవ్వాలని కోరామన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588